

సంచలన వార్తా పత్రిక

లీడర్

SANCHALANA VAARTHA PATRIKA LEADER

2 ఫిబ్రవరి 2018 శుక్రవారం

సంపుటి : 20
సంచిక : 186

Read / Share / Follow

www.leaderepaper.com
www.facebook.com /leaderramanamurthy/

ఎడిటర్ : వి.వి.రమణమూర్తి | 8 పేజీలు | వెల : రూ. 2.00 | Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad



సంచలన వార్తాపత్రిక
లీడర్ రాష్ట్రీయం

విశాఖపట్నం | శుక్రవారం 2-2-2018

ఇనిస్టిట్యూషన్ లీగ్ విజేత పోలీస్ టీం



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: జింక్ గ్రౌండ్‌లో జరిగిన ఇన్స్టిట్యూషన్ లీగ్‌లో సిటీ పోలీస్ టీం, హెచ్ఎస్ఎల్ టీం మీద ఘన విజయం సాధించిది. ముందుగా బాటింగ్ కి దిగిన హెచ్ఎస్ఎల్ టీం బ్యాట్స్ మెన్‌లు 51 పరుగులకు అల్ ఔట్ అయ్యారు, పోలీస్ టీంలో సురేష్ 4 వికెట్స్ ,గోపి 3 వికెట్స్ తీసారు. తరువాత బాటింగ్ కి దిగిన పోలీస్ టీం లో బ్యాట్స్‌మెన్ అప్పారావు చేసిన 20 పరుగులు చెసి విజయాన్ని అందిం చాయి. నిప్పులు చెరిగిన బౌలర్లు సురేష్ 4/13,గోపి3/2 చాల రేగి పోలీస్ టీం కి విజయం అందిచారు.

సాధారణ ఎలక్షన్స్‌ను తలపిస్తున్న ఉక్కు ఎన్నికలు



గాజువాక, న్యూస్‌లీడర్: ఉక్కు కార్మిక సంఘం ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలను తలదన్నేలా సాగుతున్నాయి. సంస్థకు చెందిన కార్మికులే ఓటర్లుగా ఉన్న ఈ ఎన్నికలు అసెంబ్లీని తలదన్నేలా ప్రతిష్టాత్మకంగా నిర్వహించడంతో సొమ్ము మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు అవుతుంది. కార్మిక సంక్షేమం కోసం శ్రమించేందుకు యూనియన్లు ఏర్పాటవుతాయి. సంస్థలు వాటి గుర్తింపు కోసం ఎన్నికలు నిర్వహిస్తాయి. కార్మిక సంఘం ఎన్నికలు సంస్థ అంతర్గత ఎన్నికలు మాత్రమే. అయితే లక్షలు వెచ్చించి ఎన్నికల్లో విజయం కోసం యూనియన్లు తలపడటం ఆందోళన కల్గిస్తుంది. యూనియన్లు ఎన్నికల కోసం చేస్తున్న ఖర్చు ఏ విధంగా చేస్తున్నారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోతుంది. యూనియన్ల చేస్తున్న ఖర్చును యాజమాన్యం లెక్కగట్టి తిరిగి ఇచ్చే పరిస్థితి లేదు. అయినా బహిరంగంగా బరితెగించి చేస్తున్న ఖర్చులు ఎవ్వరి ఎకౌంటులోనివన్న ప్రశ్న ఇప్పుడు తలెత్తుతుంది. యూనియన్లు ప్రతి ఏడాది డిసెంబర్ చివరినాటి జమాఖర్చులకు సంబంధించి రిటర్న్స్

- ● వేళాపాళా లేకుండా ప్రచారం
- ● బల్బ్ గుర్తు కేటాయింపుపై కోర్టుకు..

సమర్పించాల్సి ఉంటుంది. రెండేళ్లకోసారి జరిగే ఎన్నికల్లో చేస్తున్న ఖర్చు రిటర్నులలో చూపడం లేదన్నది యూనియన్లపై వస్తున్న ఆరోపణగా ఉంది. ఇంత బహిరంగంగా ఖర్చుచేస్తున్నా ప్రభుత్వ రంగ సంస్థలు యూనియన్ల చేస్తున్న ఖర్చులపై ఎందుకు లెక్కలు తేల్చడం లేదన్నది సమాధానం లేని ప్రశ్నగానే మిగిలిపోతుంది. ఉద్యోగులే కార్మిక నాయకులుగా ఎన్నికవుతారు. వారి జీతభత్యాలు లెక్కలు ప్రతి ఏడాది ఆదాయపన్ను శాఖకు సమర్పించే రిటర్న్‌లో చెప్పాలి. అయితే ఎన్నికల ఖర్చుల లెక్కలు నిగ్గుతేల్చితే వనరులు ఏఏ మార్గాల ద్వారా యూనియన్లకు చేరుతున్నాయన్నది బహిర్గతమవుతుంది. దేశవ్యాప్తంగా పన్ను విధానాన్ని పటిష్ట పర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహిస్తున్నాయి. దీని ద్వారా అక్రమ ఆదాయ వనరులను గుర్తించేందుకు వీలు కలుగుతుందన్నది ప్రభుత్వాల ఆలోచనగా ఉండే. అలాగే ఒకటే దేశం ఒకటే పన్ను విధానాన్ని సయితం అమలు చేస్తుంది. కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న సమావేశాలకు అయ్యే ఖర్చు చూస్తే కళ్లు జిగేల్ మంటాయి. వీటిపై ఎందుకు నిఘా పెట్టలేదన్నది కార్మికుల మదిని దొలిచేస్తున్న ప్రశ్నగా ఉంది. కాగా, ఎన్నికల సమయంలో ఉత్పత్తి ఆటంకం కలగకుండా ఉండేందుకు ప్రవేశ సమయాలను పెంచాలని కార్మికసంఘాలు చేసిన విజ్ఞప్తిని యాజమాన్యం త్రోసిపుచ్చింది. ఒక్కనిమషం కూడా అదనంగా గేట్లు తెరవబోమని యాజమాన్యం చెప్పింది. అయితే కార్మికుల ప్రవేశాన్ని అడ్డుకోవడం గేట్ల ముందు సమావేశాలు పెడితే చర్యలు తప్పవని నగర సౌత్ ఎసిపి రామ్మోహన్‌రావు సయితం కార్మిక సంఘాలను హెచ్చరిస్తున్నారు. అయితే అధికార పార్టీకి చెందిన పెద్దలు కార్మిక సంఘాల ప్రచారంలో పాల్గొంటుండటంతో సమయం ఎంతైనా ఏమీ చేయలేని దుస్థితిలో పోలీసులున్నారు. ఉక్కు గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ఫ్రంట్, ఇంటక్ మధ్యగతంలో పోటీ జరిగేది. అత్యధిక సంఖ్యలో కార్మిక సంఘాలు ఫ్రంట్‌గా మారి ఎన్నికల్లో తలపడటంతో ద్విముఖ, లేదా త్రిముఖ పోటీ జరిగేది. అయితే ఇప్పుడు అంతకు మించి పోటీ జరుగుతుంది. ఈ మేరకే గుర్తుల కేటాయింపు జరిగిపోవడంతో ప్రచారం ముమ్మరంగా సాగిపోతుంది. అయితే పట్టాభిరామఅప్పారావు అనే కార్మికుడు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించాడు. తనకు కేంద్ర కార్మిక కమిషనర్ అధ్వర్యంలో ఎన్నికలాధికారి కేటాయించిన బల్బ్ గుర్తుపై వివరణ ఇవ్వాల్సి ఉండగా ఎటువంటి వివరణ ఇవ్వకుండానే గుర్తు కేటాయింపు జరిగిందన్నది ఆయన వాదనగా ఉంది. దీనిపై ఎన్నికలాధికారికి గుర్తును కేటాయించడంలో సహేతుకమైన మార్గదర్శకాలు ఇవ్వాల్సిందిగా ఆయన కోర్టును అభ్యర్థించనున్నారు. బల్బ్ వెలిగే బల్బ్ లేదా వెలగని బల్బ్ అన్నది తేల్చకుండానే ఎన్నికలాధికారి గుర్తు కేటాయించడంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. దీనిపై తీర్పుకోసం వేచి ఉన్నాడు.

నిరాశపరిచింది : టీఎస్సార్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: కేంద్ర బడ్జెట్ తీవ్ర నిరాశ కలిగిందని రాజ్యసభ సభ్యులు టి. సుబ్బరామిరెడ్డి అన్నారు. ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో తెలిపిన వివారాలపై స్పం దించిన సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గురించి ప్రస్తావన లేకపోవడం అన్యాయమ న్నారు. బడ్జెట్‌లో ఎక్కడా పుర్విభజన చట్టంలో అంశాలను ప్రస్తావించలేదని, విశాఖపట్నం, ప్రధాన కేంద్రంగా రైల్వే జోన్ ప్రకటన గురించి ఈ బడ్జెట్‌లో పేర్కొంటారని ఆశగా ఎదురు చూసినప్పటికీ మళ్ళీ నిరాశే మిగలిం దని అన్నారు. రాష్ట్ర విభజన నేపథ్యం లో రూపొందిన పునర్వి భజన చట్టంపై దృష్టి సారించకపోవడం సరికాదని, వేతన జీవులకు ఈ బడ్జెట్ ఊర టని వ్వలేదని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తా మని బడ్జెట్‌లో పేర్కొన్నప్పటికీ ఆ దిశగా చర్యలు కనిపిం చలేదన్నారు. ప్రత్యేకంగా చెప్పుకోవడానికి ఏ అంశం లేని ఈ బడ్జెట్ ద్వారా మరోసారి అసంతృప్తి మిగిలిందన్నారు.

నిర్దిష్ట సిలబస్‌తో సెమిస్టర్ పద్ధతి

ఎ.యు,న్యూస్ లీడర్: ఉన్నత విద్య ఉన్నత పాఠశాల విద్య తరువాత ప్రారం భమౌతుందని ఆచార్య జి నాగేశ్వరరావు అన్నారు. ఆయన ఆంధ్ర ప్రదేశ్ అన్ ఎయిడ్ స్కూల్స్ మోనేజ్ మెంట్ అండ్ అసోషియేషన్ వారు నిరంతర సమగ్ర మూల్యాంకనం (సి.సి.ఇ) పథకం కార్యక్రమంపై కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఏ.యూలోని స్నాతకోత్సవ మందిర ములో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య జి నాగేశ్వరరావు మాట్లాడుతూ పై చదువుల విద్యార్థులకు తక్కువ పరీక్షలు ఉండడమే కాకుండా పరీక్షలకు తేదీలు ప్రకటించి నిర్వహిస్తున్నారన్నారు. ఎంత సిలబస్ ఇవ్వబోతున్నారో ముందే ప్రకటిస్తారన్నారు. కానీ పాఠశాల విద్యాశాఖ మాత్రం పసిపిల్లలకు పాఠ్యేతర అంశాలు ముఖ్యంగా అంశాల పట్టు ఉంటుందన్నారు. క్రితం ఏడాది నుండి ప్రారంభమైన నిరంతర సమగ్ర మూల్యాం కనం (సి.సి.ఇ) పథకమన్నారు.విద్యార్థి స్థాయికి, విద్యా లక్ష్యాలకు అనుగుణంగా ఉండి పాఠ్యాంశమైన, పరీక్ష లైన పై తరగతులకు, పరీక్షలకు, తాను చేరుకో వాలనుకున్న గమ్య స్థాన పరీక్షలకు మధ్య అనుసంధా నం ఏర్పరిచే విధంగా ఉంటుందన్నారు.పాఠశాల యాజ మాన్య అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి మార్పు వల్ల పై స్థాయి కోర్సులలోని మూల్యాంకనానికి పాఠశాల స్థాయి మూల్యాంకనానికి మధ్య అనుసంధానం ఏర్పడుతుందిన్నారు. దీనివలన విద్యార్థిపై, ఉపాధ్యా యుడిపై ఉన్న ఒత్తిడి బాగా తగ్గిపోయి ఉపాధ్యాయుడు బోధనలోను, విద్యార్థి చదవడంలోను ఎక్కువగా నిమగ్న మయ్యే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా బాపన్న నాయుడు, బాలరెడ్డి, కె.శ్రీనివాసరావు, యం.వి.రావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి బీ(ధీ)మా...

(మూడవ పేజీ తరువాయి)

ఒక వైద్య కళాశాలను ఏర్పాటు చేస్తామని, 24 ప్రభుత్వ వైద్య కళాశాలలు, అస్పత్రులు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. 2017 జాతీయ ఆరోగ్య పథకంలో భాగంగా అయుష్మాన్ భారత్‌ను ప్రకటించారు. పీఎం జీవన్ బీమా యోజన ద్వారా రూ.2కోట్లకు పైగా కుటుంబాలు లబ్ధి పొందుతున్నారన్నారు. సమగ్ర ఆరోగ్య సంరక్షణ, పిల్లల సేవలు, మాతృ సంరక్షణ తదితర చికిత్సలు అందించేందుకు 1.5లక్షల ఆరోగ్య కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్య కేంద్రాల వృద్ధి కోసం రూ.1200కోట్లు కేటాయించారు.

ఉద్యోగులకు తీవ్ర నిరాశ..

(మూడవ పేజీ తరువాయి)

ఎక్కువగా ఆశించారు. కానీ పన్ను మినహాయింపుల పరిమితుల జోలికి పోకుండా.. వీటిని యథావిధిగా ఉంచడంపై జైట్లీ బడ్జెట్‌పై వేతన జీవులు తీవ్ర నిరాశవ్యక్తం చేశారు. ఆదాయపు పన్ను పరిధిలోకి కొత్తగా 5 లక్షల మంది చేరినట్టు చెప్పారు. అదనంగా రూ.90వేల కోట్ల ఆదాయ పన్ను వసూలైనట్టు తెలిపారు.

తెలు'గోడు' పట్టలేదు

(మూడవ పేజీ తరువాయి)

చొరవ చూపుతుందన్న అంచనాలు గల్లంతయ్యాయి. ఏపీ విషయానికి వస్తే రాజధాని నిర్మాణానికి నిధులు, ఆర్థిక సంఘం నిధులు, ద్రవ్యలోటును భర్తీ చేసేందుకు సాయం, పారిశ్రామిక ప్రోత్సహకాలు, రైల్వేజోన్ ప్రకటన.. ఇలా పలు హామీలపై బడ్జెట్ సాయాన్ని ఆశించగా వాటి ఊసే లేకపోవడం గమనార్హం. విభజన హామీలకు బడ్జెట్‌లో మోక్షం లభిస్తుందన్న ఆశలకూ గండిపడింది. పోలవరం ప్రాజెక్టు స్థితిగతులు.. నిర్మాణానికి నిధుల ఊతంపై బడ్జెట్‌లో భరోసా కల్పిస్తారన్న అంచనాలనూ కేంద్రం విస్మరించింది. కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ పెట్టుకున్న ఆశలూ నెరవేరలేదు. ప్రాణహిత-చేవెళ్లను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని, బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఎయిమ్స్ హామీలు ఆచరణకు నోచుకుంటాయన్న ఆశలు ఫలించలేదు. ఇక మిషన్ భగీరథ, మిషన్ కాకతీయకు నిధుల కేటాయింపుపైనా చాలా కాలంగా తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్నికోరుతూ వస్తున్నా బడ్జెట్‌లో ఆ దిశగా ఎలాంటి చర్యలూ లేకపోవడంతో నిరాశ ఎదురైంది.

పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ



కేజీహెచ్ ఆవరణలో ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్న సంస్థ సభ్యులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్వామీ వివేకానంద స్వచ్ఛంద సంస్థ అధ్వర్యం లో కేజీహెచ్‌లో రోగుల సహాయకులకు ఆహార పొట్లాలు పంపిణీ చేసారు. శు భకార్యాలలో మిగిలిపోయిన ఆహార పదార్థాలను చెత్తబుట్టలో పారే యకుండా పేదలకు అందేలా సంస్థ గత కొంది కాలంగా శ్రమిస్తుంది. సంఘ సేవకులు చింతపల్లి సూకరాజు చేతుల మీదుగా జరిగిన ఈ సేవా కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుదు సూరాడ అప్పారావు, దూడ రాజు, దొలపల్లి ఎల్లాజీ వాసుపల్లి ఉమాదేవి పాల్గొన్నారు.

"ముఖ్యమంత్రి ఈ-ఐ కేంద్రం" ప్రారంభం

ఉచిత నేత్రపరీక్షలు, ఆరురకాల కళ్లద్దాలు పంపిణీ



అమరావతి, న్యూస్‌లీడర్: "ముఖ్యమంత్రి ఈ-ఐ కేంద్రం"న్ని అన్‌లైన్‌లో ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారు. గురు వారం సీఎం ఉండవల్లిలోని నివాసం నుంచి రాష్ట్రంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రాలలో 115 సెంటర్లలో ఈ ఐ-కేంద్రాలను అన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. ముఖ్యమంత్రి ఈ-ఐ కేంద్రాలలో రోగి వివరాలు నమోదు, అత్యాధునికమైన వైద్య పరికరాల సహాయంతో కంటి చూపు సంబంధిత పరీక్షలు చేస్తారు. ఫన్డస్ కెమెరా ద్వారా డయాబెటిక్ రెటినోపతి, మాకులర్ డిజెనరేషన్, కేటరాక్ట్, గ్లాకోమా వంటి వ్యాధులను కనుగొంటారు. ఉచిత కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోడు పంపిణీ చేస్తారు. మగవారికి, ఆడవారికి, పిల్ల లకు వేరుగా 8 రకాల కళ్లజోళ్లను ఉచితంగా అంది స్తున్నారు. అవసరమైతే ఈ సెంటర్స్‌ను పెంచి విద్యార్థు లకు కంటి పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం భావి స్తోంది. ఏజెన్సీ ప్రాంతలలో ఉన్న గిరిజనుల కోసం 21 ఏరియా అనుపత్రులలో ప్రారంభించనున్న ఎస్ఎన్‌సీయూ మిని కేంద్రంను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ కేంద్రాల ద్వారా శిశు మరణాలను అరికట్టవచ్చని, ఈ కేంద్రంను రూ.7.19 వ్యయంతో నిర్మిస్తున్నారు. 4 పడకలు ఏర్పాటు చేసి అప్పుడే పుట్టిన శిశువులకు చికిత్స అందిస్తారు. తక్కువ బరువుతో పుట్టిన శిశువులు, ముందు గా పుట్టిన శిశువులు, కామెర్లు వ్యాధి సోకిన శిశువులకు ఇక్కడ చికిత్స అంది స్తారు. ఎంఎంఆర్, ఐఎంఆర్‌పై యూని సెఫ్ వారితో వైద్య,ఆరోగ్యశాఖ ఎంఓ యూ కుదుర్చుకున్నది. ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి ఇందుకు నాలెడ్జ్ పార్టనర్‌గా ఉంటారు. మాతృత్వ మరణాలను తగ్గించేందుకు "తల్లి సురక్ష" యాప్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. నేషనల్ క్వాలిటీ స్టాండడ్స్ ఉన్న 4 ప్రభుత్వ ఆసుపత్రులు (విజయనగరం, రాజమండ్రి, అనకాపల్లి, ఒంగోలు) సూపరింటెండెంట్లకు ముఖ్యమంత్రి చేతులమీదగా సర్టిఫికెట్లు అందించారు. తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్, ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఎన్టీఆర్ బేబి కిట్స్, మహాప్రస్థానం, ఎన్టీఆర్ వైద్యసేవలు, ఆరోగ్య రక్ష, ఉచిత డయాలసీస్ పరీక్షలు చేస్తున్నారు. 12 వేలమంది వైద్య విద్యార్థులు గ్రామాలకి వెళ్లి పరీక్షలు చేస్తున్నారు. ఎన్టీఆర్ లకు చెల్లించవలసిన జీతాలు, పీజీ వైద్యా విద్యార్థులకు స్టయిఫండ్ చెల్లించేందుకు రూ.7 కోట్లు విడుదల చేస్తూ జివో ఇచ్చామని మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా 14 మెడికల్ కాలేజిలు 14 అసుపత్రులు అమరావతిలో వస్తున్నాయని, ఈ ప్రాంతంలో ఉన్న వారు ఇక్కడే వైద్యం చేయించుకోవచ్చని. పక్క రాష్ట్రలకు వైద్యం కోసం వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. పక్క రాష్ట్రలు వారు కూడ వైద్యం కోసం ఇక్కడికి వస్తారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య,ఆరోగ్య ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

పచ్చికబైళ్లే మీడియాకు వేదికలు

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఉద్యోగులకు తప్పని తిప్పలు



అమరావతి, న్యూస్‌లీడర్: వెలగపూడి సచివాలయంలో ప్రెస్‌మీట్ ఏర్పాటుకు సరైన వేదిక లేకపోవడంతో వారంతా రోడ్లపైనా, పచ్చి కబైళ్లపైనే ఆధారపడుతున్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సైతం ఇటువంటి ఇబ్బందులు తప్పడం లేదు. ఉమ్మడి హైదరాబాద్‌లోని సచివాలయంలో ఎవరైనా మాట్లాడు కునేందుకు అనువుగా ఓ వేదిక ఉండేది. అయితే నవ్యాం ధ్రప్రదేశ్‌లో నిర్మించిన సచివాలయంలో ఇటువంటి ఏర్పాటు చేయలేదు. సచివాలయం ఆవరణలోని ఐదు బ్లాకులలో మంత్రుల చాంబర్‌లలోనే మంత్రులు ప్రెస్‌మీట్‌లు ఏర్పాటుచేసుకుంటున్నారు. అదీకాక నాలుగో బ్లాక్‌లో ఉన్న పబ్లిసిటీ సెల్‌లో కూడా మంత్రులు ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహించుకునే వీలుంది. ఇటీవల బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కూడా మీడియాతో మాట్లాడేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పబ్లిసిటీ సెల్‌లో మాట్లాడేందుకు ఎమ్మెల్యేలను అవకాశం లేదు. దీంతో పబ్లిసిటీ సెల్ బయట నిలబడే మీడియాతో మాట్లాడారు. "మీడియాకు వేదిక ఉంటే బాగుండేది. ఈ అవస్థలు తప్పేవ"ని విష్ణుకుమార్ రాజు పెదవివిరిచారు. అదే విధంగా ఉద్యోగులు, ఇతరులు తమ బాధను, ఇబ్బందులను మీడియాకు తెలియజేయాలంటే ఇక్కడ ఏ సౌకర్యం లేకపోవడంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పాలనలో ఉన్న లోటుపాట్లను, అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఎత్తిచూపేందుకు అవకాశం లేకుండా చేయడం భావ్యం కాదని ప్రతిపక్ష నేతలు కూడా గతంలో విమర్శలు చేశారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
శుక్రవారం • 2 ఫిబ్రవరి 2018 । సంపుటి : 20 సంచిక : 186 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/

కోర్టుకెక్కిన రెవెన్యూ లీలలు

మర్రిపాలెం,కప్పరాడలో భూ రికార్డుల తారుమారు
కబ్జాకోరులతో చేయి కలిపిన రెవెన్యూ అధికారులు
వివరాలు బహిర్గతం చేయాలని ఆదేశించిన న్యాయస్థానం


న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

విశాఖ నగరంలో గల ప్రభుత్వ భూ ములను మాయం చేసే విషయంలో రెవెన్యూ యంత్రాంగం కబ్జాకోరులకు అందిస్తున్న సాయం ఏకంగా హైకోర్టు న్యాయ మూర్తినే

మిగతా 7లో ▶



భజన బడ్జెట్



ప్రత్యేక ప్రతినిధి

కేంద్ర విత్తమంత్రి అరుణ్ జైట్లీ గురువారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ భజన బడ్జెట్‌గా పేరు మూటకట్టుకుంది. జైట్లీ తన ప్రసంగంలో తొలిమాటగా " ఇది సాహసోపేతమైన బడ్జెట్ "అని చెప్పారు. రెండో వాక్యం నుంచి మోదీ భజన అందుకున్నారు.మూడేళ్ళ సగటు వృద్ధి రేటు 7.5 గా నమోదైందని, ఏడో ఆర్థిక శక్తిగా ఎదిగామనీ, ఐదో స్థానం ఎంతో దూరంలేదని, విదేశీ పెట్టుబడులు పెరిగాయని, ఎగుమతులు 15 శాతం పెరుగుతాయనీ, నిజాయితీ పారదర్శక విధానాలతోనే ఈ మార్పులొచ్చాయని చెబుతూ ఇదంతా మోదీయిజమేనని చెప్పకనే చెప్పారు. అయితే ఈ బడ్జెట్ వేతన జీవులను ఆకట్టుకోలేకపోయిందనే చెప్పుకోవాలి. అలాగే మహానగర ప్రజలకు కూడా ఇది కొంత మేరకే సంతృప్తినిచ్చింది. గ్రామీణ రంగానికి మాత్రం కాస్త ఊరటనిచ్చిందనే చెప్పుకోవాలి.అలాగే వయోవృద్ధులకు కూడా ఈ బడ్జెట్ కొంత అదనపు ప్రయోజనాలను చేకూర్చింది. రానున్న అసెంబ్లీ ఎన్నికలు, దేశంలో నెలకొన్న తాజా పరిస్థితుల నేపథ్యంలో ఈ బడ్జెట్‌పై వేతన జీవులు, ఉద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.కానీ ఆర్థిక మంత్రి వారి ఆశలపై నీళు చల్లారు.గ్రామీణ రంగం, మౌలిక సదుపాయాల కల్పన, రైతు సంక్షేమం, వ్యవసాయ రంగాలకు ప్రాధన్యతనిస్తూ ఎన్‌డిఏ ప్రభుత్వ నాలుగో బడ్జెట్ సభలోకి

మిగతా 6లో ▶

తెలు'గోడు' పట్టలేదు

ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై గంపెడాశలు పెట్టుకున్న తెలుగు రాష్ట్రాలకు నిరాశే ఎదురైంది. విభజన హామీలు, రాజధానికి నిధుల వంటి అంశాలపై మాటమాత్రంగానైనా ప్రస్తావించకపోవడం తీవ్ర అసంతృప్తి మిగిల్చింది. 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు చిట్టచివరి పూర్తిస్థాయి బడ్జెట్ కావడంతో విభజన సమస్యలకు పరిష్కారంగా కేంద్రం ఈ బడ్జెట్‌లో

మిగతా 2లో ▶

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్ల జీతాలు భారీగా పెంపు

2018-19 సంవత్సరం బడ్జెట్ నిరుపేదలకు, మధ్య తరగతి వారికి ఎలా ఉన్నా రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, గవర్నర్లకు మాత్రం బంపర్ బొనాంజా అందించింది. ఈ బడ్జెట్‌లో వారి జీతాలు ఒక్కసారిగా మూడు రెట్లకు పైగా పెరిగాయి. ప్రస్తుతం రాష్ట్రపతి జీతం 1.5 లక్షలు, ఉపరాష్ట్రపతికి 1.25 లక్షలు, గవర్నర్లకు 1.1 లక్షలుగా ఉన్నాయి. కాగా తాజా నిర్ణయం ప్రకారం రాష్ట్రపతి జీతం నెలకు 5 లక్షలు. ఉపరాష్ట్రపతి 4 లక్షలు, గవర్నర్లకు 3.5 లక్షల లభిస్తుంది. దీని ప్రకారం వీరి జీతాలు మూడు రెట్లు కంటే అధికంగా పెరిగినట్లు తెలుస్తోంది.



సార్ వర్సెస్ స్టాఫ్

పురపాలక కమిషనర్‌తో ఉద్యోగుల అంతర్యుద్ధం
కొత్త కమిషనర్ రాకతో వేడెక్కిన వాతావరణం

6లో

ఆరోగ్యానికి బీ(ధీ)మా...



జాతీయ ఆరోగ్య బీమా పథకం ద్వారా నిరుపేదలు లబ్ధి పొందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆరోగ్య రంగానికి రూ.1.38 లక్షల కోట్లు కేటాయించారు. జాతీయ ఆరోగ్య బీమా పథకం ద్వారా దాదాపు 10కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతారని ఆయన వెల్లడించారు. రూ.330 ప్రీమియం చెల్లింపుతో 10 కోట్ల పేద కుటుంబాలకు రూ.5లక్షల వరకు ఆరోగ్య బీమా ప్రకటించారు. దీని వల్ల 50 కోట్ల మంది వినియోగదారులు లబ్ధిపొందనున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం ఇదే. క్షయ రోగుల సంక్షేమం కోసం రూ.600కోట్లు కేటాయించినట్లు జైట్లీ వెల్లడించారు. మూడు పార్లమెంటు నియోజకవర్గాలకు

మిగతా 2లో ▶

ఉద్యోగులకు తీవ్ర నిరాశ..



ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న వేతన జీవులకు తీవ్ర నిరాశ ఎదురైంది. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితులను ఎలాంటి మార్పులు చేయకుండా యథావిధిగా ఉంచారు. ప్రయాణ, వైద్య ఖర్చులకు మాత్రమే రూ.40వేల వరకు పన్ను రాయితీని(స్టాండర్డ్ డిడక్షన్‌ను) ఇవంచరెన్నట్లు తెలిపారు. ఇదీ కూడా వ్యక్తిగత వ్యాపారస్తుల కంటే ఎక్కువగా పన్నులు చెల్లిస్తున్న వారికేనని చెప్పారు. సీనియర్ సిటిజన్లకు వైద్య ఖర్చులకు అదనపు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో 2.5 కోట్ల వేతన ఉద్యోగులకు, పెన్షనర్లకు లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు. రూ.250 కోట్ల రెవెన్యూ ఉన్న కంపెనీలకు కార్పొరేట్ పన్నుని 25 శాతం తగ్గించారు. కాగ, వ్యక్తిగత పన్ను మినహాయింపుల పరిమితులను ఈ బడ్జెట్‌లో పెంచబోతున్నారని, దీంతో తమకు ఎంతో మేలు చేకూరనుందని శాలరీ క్లాస్ ప్రజలు

మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం
శుక్రవారం 2-2-2018

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు, మాఘమాసం, శుక్లపక్షం

బ.విదియ మ. 12:55 వరకు
మఘ మ. 12:50 వరకు
వర్జ్యం రా. 8:17 నుండి 9:48 వరకు
దు.ము: ప. 8-40 నుండి 9-35 వరకు
పు.దు.ము: మ. 12-31 నుండి 1-21 వరకు
రా.కా: ప 10-41 నుండి 12-13 వరకు

వైఖరిపై అయోమయం

నాగా పోరాట సంస్థలు పొరుగు రాష్ట్రాల్లోని నాగాలు ప్రబలంగా ఉండే ప్రాంతాలను నాగాలాండ్‌తో కలుపాలని డిమాండ్ చేస్తున్నాయి. కేంద్రంతో కుదిరిన రహస్య అవగాహనలో ఈ అంశం ఉన్న దా అనే ఆందోళన మణిపూర్, అసోం, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలలో వ్యక్తమవుతున్నది. నాగాలాండ్ ఉద్రిక్తమయ్యే కొద్దీ పొరుగున ఉన్న మణిపూర్, అసోం ప్రాంతాల్లో తీవ్ర అలజడి చెలరేగుతున్నది. బీజేపీ ప్రయోజనాల సంగతి ఎట్లా ఉన్నా, నాగాలాండ్‌తో పాటు పొరుగు రాష్ట్రాలలోని ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా సమస్యను పరిష్కరించవలసిన బాధ్యత కేంద్రంపై ఉన్నది. ఈశాన్య ప్రాంతంలో మళ్ళా నాగాలాండ్ వివాదం ముందుకురావడం ఆందోళన కలిగిస్తున్నది. నాగాలాండ్‌లోని పదకొండు పార్టీలు ఏకతాటిపైకి వచ్చి ఫిబ్రవరిలో జరిగే శాసనసభా ఎన్నికలలో తమ అభ్యర్థులను నిలబెట్టకూడదని నిర్ణయించాయి. ఈ నిర్ణయానికి వచ్చిన పదకొండు పార్టీల నాయకులలో స్థానిక బీజేపీ, కాంగ్రెస్ నేతలు కూడా ఉన్నారు. ఈ సమావేశంలో పాల్గొ న్న తమ పార్టీకి చెందిన ఇద్దరు స్థానిక నాయకులను బీజేపీ కేంద్ర నాయకత్వం సస్పెండ్ చేయక తప్పలేదు. అయినప్పటికీ బీజేపీ స్థానిక నాయకులు ఇందుకు భిన్నమైన వైఖరి ప్రదర్శించే సూచనలు లేవు. ఇంతకు మించి రాష్ట్రంలో అధికార కూటమి డెమొక్రాటిక్ అలయెన్స్ ఆఫ్ నాగాలాండ్‌లో నాగా పీపుల్స్ ఫ్రంట్, బీజేపీ భాగస్వామ్యపక్షాలుగా ఉన్నాయి. ఎన్నికల బహిష్కరణ నిర్ణ యం తీసుకున్న కోర్ గ్రూప్‌లో నాగా పీపుల్స్ ఫ్రంట్‌ది కీలక పాత్ర. మార్చి 12వ తేదీతో నాగాలాండ్ శాసనసభ గడువు ముగుస్తున్నది. దీంతో ఫిబ్రవరి 27వ తేదీన ఎన్నికలు జరుగవలసి ఉన్నది. నాగాలాండ్‌లో ఎన్నికలు జరిపి తీరుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కిరెన్ రిజిజు ప్రకటించడంతో నాగా సంఘాలు ఫిబ్రవరి ఒకటవ తేదీన రాష్ట్ర బంద్‌కు పిలుపు ఇచ్చాయి. పరిష్కారం లేకపోతే ఎన్నికలు లేవు (నో ఎలక్షన్ విథౌట్ సొల్యూషన్) నినాదంతో నాగాలాండ్ ఉద్రిక్తంగా మారింది. అనూహ్యరీతిలో నాగా సంఘాలన్నీ సంఘటితమై ఉద్యమానికి కేంద్రంపై ఒత్తిడి తేవడానికి సిద్ధపడ్డాయి. మరోవైపు బీజేపీ కేంద్ర నాయకత్వ ప్రతినిధులు మిత్రపక్షమైన నాగాలాండ్ పీపుల్స్ ఫ్రంట్‌తో సీట్ల సర్దుబాటు చర్చలు రహస్యంగా సాగిస్తున్నారనే వార్తలు వెలువడ్డాయి. దీంతో బీజేపీ అనుసరిస్తున్న వైఖరిపై అయోమయం ఏర్పడ్డది. నాగాలాండ్ గిరిజన తెగలలో, సాయుధ గ్రూపులలో, రాజకీయపార్టీలలో ఏనాడూ లేనంత ఐక్యత కనబడుతున్నది. నాగాలాండ్ సమస్యకు పరిష్కారం సాధించే సమయం వచ్చిందనే అభిప్రాయం వారిలో వ్యక్తమవుతున్నది. ఈ రాజకీయపక్షాలేవీ ఎన్నికలను వ్యతిరేకించడం లేదు. కాకపోతే నాగాలాండ్ సమస్య ఎట్లాగూ పరిష్కారానికి దగ్గరలో ఉన్నది కనుక, ఎన్నికలు వాయిదా వేసి, చర్చలు సాగించి, శాశ్వత పరిష్కారం సాధించాలనే పట్టుదల వారిలో కనిపిస్తున్నది. నాగా గ్రూపులలో సమస్య పరిష్కారం అవుతుందనే దృఢమైన విశ్వాసం కలుగడానికి కార ణం కేంద్రం గతంలో కుదుర్చుకున్న ఒప్పంద మే. ఆ ఒప్పందం ఏమిటనేదే అంతుచిక్కని రహస్యం! 2015 ఆగస్టు మూడవ తేదీన భారత ప్రభుత్వానికి, నేషనల్ సోషలిస్టు కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్-ఐజాక్ ముయివా వర్గం (ఎన్ఎస్‌సీఎన్-ఐఎం) నేతృత్వం లోని సాయుధ బృందాలకు మధ్య నాగా శాంతి ఒప్పందం (ఫ్రేమ్‌వర్క్ అగ్రిమెంట్) కుదిరింది. ఇది సమస్యకు ముగింపు మాత్రమే కాదు, నూతన భవిష్యత్తుకు ఆరంభం అని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో వ్యాఖ్యానించారు. కానీ రెండు పక్షాలకు మధ్య కుదిరినది పూర్తిస్థాయి ఒప్పం దం కాదు. ఒప్పందానికి ప్రాతిపదిక మాత్రమే. అయితే ఈ రెండు పక్షాలకు మధ్య కుదిరిన స్థూల అవగాహన ఏమిటి? అందులో ఏమైనా వివాదాస్పద అంశాలు ఉన్నాయా అనేది ఇప్ప టివరకు బయటకు తెలువదు. కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించడం లేదు. సుదీర్ఘకాలంగా నానుతున్న సమస్య కనుక, దీని పరిష్కారం కోసం తాత్కాలికంగా గోప్యత పాటించడంలో తప్పేమిటనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఈ కారణంగానే సమాచార కమిషన్ కూడా ఈ గోప్యతను సమర్థించింది. కానీ ఈ అవగాహనను అమలు చేయడం సాధ్యమా? అమలుచేసే క్రమంలో కొత్త సమస్యలు తలెత్తుతాయా? ఇందులోని అంశాలే సమస్య మళ్ళా తెరపైకి రావడానికి కారణమా అనే సందేహాలు తలెత్తున్నాయి. కేంద్ర ప్రభుత్వంతో నాగా సంస్థలు కుదుర్చుకున్న అవగాహన అంశాలు మీడియాలో బయటకు వచ్చినప్పటికీ వాటిని ధ్రువీకరించడం సాధ్యం కాదు. 2018 జనవరి 31లోగా నాగా సమ స్య పరిష్కరిస్తామని కేంద్రం ఫ్రేమ్‌వర్క్ అగ్రిమెంట్‌లో హామీ ఇచ్చిందని, ఇందులో విఫలమైనందు వల్లనే నాగా సంస్థలు తక్షణ ఒప్పందానికి పట్టుబడుతున్నాయని ఒక వాదన వినబడుతున్నది. గతంలో కాంగ్రెస్ మోసం చేసిందనీ, ఇప్పుడు బీజేపీ కూడా అదేవిధంగా వ్యవహరిస్తుందనే భయం నాగా గ్రూపుల్లో, అధికార పార్టీలో ఉన్నది. కేంద్రం సుముఖంగా ఉన్నదనీ, తాము గట్టిగా ఒత్తిడి చేస్తే శాశ్వత పరిష్కారం లభిస్తుందనే భావన కూడా బలంగా ఉన్నది. నాగా పోరాట సంస్థలు పొరుగు రాష్ట్రాల్లోని నాగాలు ప్రబలంగా ఉండే ప్రాంతాల ను నాగాలాండ్‌తో కలుపాలని డిమాండ్ చేస్తున్నాయి. కేంద్రంతో కుదిరిన రహస్య అవగాహనలో ఈ అంశం ఉన్న దా అనే ఆందోళన మణిపూర్, అసోం, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలలో వ్యక్తమవుతున్నది.


సెన్సార్‌పై పోరాటం చేయాలి

గూగుల్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇతర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కంపెనీల సహకారంతో అమెరికా ప్రభుత్వం ప్రగతిశీల వెబ్‌సైట్స్‌ను ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నది. ఇటువంటి అణచివేత విధానాలను పెట్టుబడిదారీ ప్రభుత్వాలు ప్రపంచ వ్యాప్తంగా అమలు చేస్తున్నాయి. ఇలా విధించబడుతున్న సెన్సార్‌షిప్‌తోపా టుగా ఇంటర్‌నెట్‌లో ప్రజలు చదువుతున్న విషయాలపైన, రాస్తున్న విషయాలపైన, ఆలోచిస్తున్న విషయాలపైన ఈ ప్రభుత్వాలు గూఢచర్యం చేస్తున్నాయి. రాజ్య, మిలిటరీ-గూఢచార ఏజన్సీల, టెక్నాలజీ కార్పొరేట్ కంపెనీల కూటమి చర్యలు వాక్ స్వాతం త్ర్యానికి, ఇతర ప్రజాస్వామిక హక్కులకు ప్రమాద కరంగా పరిణమిస్తున్నాయి.

సెర్చి ఫలితాల నుంచి వామపక్ష వెబ్‌సైట్లను గూ గుల్ ఎలా మినహాయిస్తున్నదనే విషయాన్ని గత వేసవి కాలంలో వరల్డ్ సోషలిస్టు వెబ్‌సైట్ ప్రచురించింది. అలానే వామపక్ష వెబ్‌సైట్లను దర్శించకుండా ప్రజల ట్రాఫిక్‌ను ఎలా పరిమితం చేస్తున్నదో కూడా వరల్డ్ సోషలిస్టు వెబ్‌సైట్ ప్రచురించింది. ఈవిధంగా దాదాపు 70శాతం పాఠకులకు వామపక్ష వెబ్‌సైట్లను అందు బాటులో లేకుండా ఈ కూటమి చేస్తున్నది. ఇలా గూగుల్ సెర్చి ఫలితాల ప్రతికూలతను ఎదుర్కొంటున్న వెబ్‌సైట్స్‌లో కౌంటర్‌పంచ్.ఆర్గ్, ఆల్టర్ నెట్.కామ్, వికీలీక్స్. కామ్, ట్రూత్‌డిగ్.ఆర్గ్ మొదలైన వెబ్‌సైట్స్ ఉన్నాయి.

ఈ సెన్సార్ రాజకీయంగా బ్లాక్‌లిస్టింగ్ స్థాయిలో ఉన్నదని గూగుల్ ఎగ్జిక్యూటివ్స్‌కు రాసిన బహిరంగ లేఖలో వరల్డ్ సోషలిస్టు వెబ్‌సైట్‌కి చెందిన అంతర్జాతీయ ఎడిటోరియల్ బోర్డు చైర్మన్ డేవిడ్ నార్త్ రాశాడు. మీరు అంగీకరించని అభిప్రాయాలను ప్రజలకు అందకుండా చేయటమే గూగుల్ తయారు చేసిన సాఫ్ట్‌వేర్ అల్‌గోరిథమ్ ప్రధానోద్దేశం అని ఆయన రాశాడు. గూగుల్ వ్యాపార నియమాలు ఏమైన ప్పటికీ వామపక్ష ఆలోచనా స్రవంతిని రాజకీయంగా బ్లాక్‌లిస్టు చేయటం చట్టపరంగాను, నైతికంగాను అంగీ కారం కాదు. ఇది గుత్తాధికారాన్ని పచ్చిగా దుర్వినియోగం చేయటంతప్ప మరొకటి కాదు.

అయితే గూగుల్ ఈ బహిరంగ లేఖకు సమాధా



నం రాయలేదు. కానీ 2017 సంవత్సరం, సెప్టెంబరు26వ తేదీనాడు న్యూయార్క్ టైమ్స్‌లో ఈ విషయం గురించి ఒక వ్యాసం ప్రచురితమైంది. 'రాజకీయ, లింగ, జాతి, వర్ణ ప్రభావం పడకుండా ఉండటానికి గూగుల్ సెర్చి అల్గోరితమ్‌ను తీవ్రంగా పరీక్షిస్తున్నారు' అని ఆ వ్యాసంలో పేర్కొన్నారు. ఇది పచ్చి అబద్ధం. ఈ సెన్సార్‌షిప్ విషయం బయటపడిన తరువాత ప్రభుత్వ-మిలిటరీ, గూఢచార ఏజన్సీల-టెక్నాలజీ కార్పొరేట్ల కూటమి ఈ సెన్సార్‌షిప్ ప్రయత్నాలను తీవ్రస్థాయిలో విశ్వవ్యాప్తం చేసింది.


2017 సంవత్సరం డిసెంబరులో అమెరికా అధ్య క్షుడు ఇంటర్‌నెట్ తాటస్థ్యాన్ని రద్దు చేశాడు. అలాగే జర్మనీ, ఫ్రాన్స్‌వంటి ఇతర దేశాలు కూడా ఇంటర్ నెట్‌లో వాక్ స్వేచ్ఛని అణచివేయటం ఆరంభించాయి. 2016 సంవత్సరం జనవరి నుంచి వామపక్ష వెబ్‌సైట్ల సమాచారాన్ని ఫేస్‌బుక్ అడ్డుకోవటం మొదలెట్టింది. 'ఫేస్‌బుక్‌లో చేరినవారినందరి ఒంటరితనాన్ని దూరం చేసి, వారిని దగ్గర చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాము' అని సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ ప్రకటించాడు. ఇది కార్పొరేట్ ద్వంద్వ ప్రమాణం తప్ప మరొకటి కాదు.

ప్రజాస్వామిక హక్కులకు తీవ్ర ప్రమాదం ఏర్పడింది. 1990 దశకంలో అభివృద్ధి చెందిన ఇంటర్‌నెట్ సమాచార మార్పిడికి, ప్రపంచ వ్యాప్తంగా వార్తా, ప్రసార సౌకర్యాలు ఊహాతీత స్థాయిలో పెంచగలిగే సాధ్యతకు మార్గం సుగమం చేసింది. అయితే సామా జిక అసమానతల కారణంగా ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తి, నిరంతరం చెలరేగుతున్న అంతర్జాతీయ ఘర్షణల కారణంగా పెట్టుబడిదారీ ప్రభుత్వాలు, సమాచారాన్ని, కృత్రిమ మేధను, కమ్యూనికేషన్ల టెక్నాలజీల ను నియంత్రించే బడా పెట్టుబడిదారులు ఒక కూట మిగా ఏర్పడి ఇంటర్‌నెట్‌ను ప్రయివేటు లాభాలకు, గూఢచర్యానికి, నియంతృత్వానికి వేదికగా మార్చారు.

సమాచారంపైనా, అనూహ్యస్థాయిలో జరిగిన సంపద కేంద్రీకరణమీదా, యుద్ధ ప్రచారంపైనా తమకు గల గుత్తాధిపత్యానికి ఇంటర్‌నెట్‌తో ప్రమాదం ఏర్పడిందని పాలకవర్గాలు గుర్తించాయి. ప్రజాస్వామ్యం తోను, సమాచారం స్వేచ్ఛగా ప్రవహించటంతోను వర్త మాన పెట్టుబడిదారీ వ్యవస్థకు పొసగదు. ఇంటర్ నెట్‌లో చర్చలు, సమాచార మార్పిడి, పెట్టుబడిదారీ దోపిడీకి, సామ్రాజ్యవాద యుద్ధాలకు వ్యతిరేకంగా రాజ కీయ సమీకరణలు జరగటం ప్రమాదమని ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నియంత్రిస్తున్న ఈ పెట్టుబడిదారులు భావిస్తున్నారు. 2017లో 52శాతం ప్రజలు ఇంటర్ నెట్ ఉపయోగించారు. అంటే 380కోట్ల మంది ప్రజలు ఇంటర్‌నెట్ ఉపయోగించారన్నమాట. యువతీ యువకుల్లో 70శాతం అంటే 83కోట్ల మంది ఆన్‌లైన్ లో ఉంటున్నారు. ఇండియా, చైనాలలో వీరి సంఖ్య 32కోట్లదాకా ఉన్నది.

ప్రస్తుత పరిస్థితులలో ప్రపంచ ప్రజలు ముఖ్యంగా కార్మిక వర్గం గతంలో ఎన్నడూలేని స్థాయిలో పరస్పర కమ్యూనికేషన్‌లో ఉన్నారు. ఇది రాజకీయంగా సంఘ టితం కావటానికి గొప్ప అవకాశాన్ని అందిస్తుంది. ప్రజాస్వామ్యం, సమానత్వం, సోషలిజం కోసం జరిగే పోరాటాలకు ఎటువంటి ఆటంకాలు లేని ఇంటర్‌నెట్ అవసరం. అందుకోసం ఇంటర్‌నెట్ సెన్సార్‌షిప్‌పై ప్రపంచ ప్రజలందరూ వివిధ స్థాయిల్లో, వివిధ రూపా ల్లో అలుపెరుగని పోరాటం చేయవలసి ఉంటుంది.

బుద్ధుడు సందేశాలు



జ్ఞాన గంగలో మునిగి సేద తీర్చుకున్నాడు

ఆ కాలంలో కాశీలో యశుడనే యువకుండేవాడు అతడి తండ్రి శ్రీమంతుడైన వర్తకుడు. ప్రపంచంలో కష్టాలు కడగండ్లు చూసిన యశుడికి చిత్త శాంతి కరవయ్యింది. ఒక రాత్రి రహస్యంగా ఇల్లు విడిచి బుద్ధుని కడకు చేరాడు. అయ్యో! ఈ ప్రపంచంలో అన్నీ కష్టాలే. అంతా దు:ఖమే,ఏం చేయాలి? అని వాపోయాడు. బుద్ధుడు అతడిని ఓదారుస్తూ, ఇక్కడ కష్టాలు, కన్నీళ్ళు లేవు. నా దగ్గర చేరు. నీకు సత్యాన్ని బోధిస్తాను, సత్యం నీ దు:ఖాన్ని పోగొడుతుంది. అన్నాడు. కష్టాలు, బాధలు, వ్యధలు, కన్నీళ్లు లేవన్న మాట వినగానే యశుని మనస్సు శాంతించింది. బుద్ధుని చెంతచేరి ఆయన బోధనలు ఆలకించారు. దానం, ధర్మం, నీతి, న్యాయం గురించి బుద్ధుడు చెప్పి, నేనున్నాను అనే ఆలోచన సారహీనమైన శుష్కాడంబరం అని వివరించాడు. కోరికల వల్ల కలిగే ప్రమాదాలు సూచించాడు. జీవితంలో ఎదురయ్యే మాలిన్యాలను ఎలా తప్పించుకోవాలో, ముక్తి పథాన ఎలా పయనించాలో అతనికి ఉపదేశించాడు.

యశునికి ప్రపంచంపట్ల ఉన్న ఏహ్యాభావం పోయింది. పవిత్రమైన జ్ఞాన గంగలో మునకలిడి అతడు సేద తీర్చుకొన్నాడు. తనకు లభించిన సత్య దృష్టితో తనను తాను చూసుకొని ముత్యాలు, రత్నాలు ధరించినందుకు సిగ్గుపడ్డాడు. అతని అంతరంగంలో మెదులుతున్న ఆలోచనలను పసికట్టి తథాగతుడు ఇలా అన్నాడు. మణి హారాలు ధరించిన మనిషి అయినా మనస్సునూ ఇంద్రియాలను జయించవచ్చు. బయటకు కనిపించే రూపం మనిషి మతాన్నీ, మనస్సునూ ప్రభావితం చేయలేదు.

ఒక శ్రమణుడు తపస్విలా కాషాయాంబరాలు ధరించవచ్చు. కాని అతని మనస్సు ప్రపంచ విషయాల్లోలీనమై ఉండవచ్చు గదా! అడవిలో ఒంటరిగా ఉన్నా విషయ సుఖాలు కోసం ఆరాటపడేవాడు భోగి అవుతాడు కాని యోగి కాలేడు.

సాధారణ వేషంలో జనపదంలో ఉన్న మనిషి అయినా ఉన్నతమైన ఆలోచనలతో యోగి కావచ్చు. అహంకారాన్ని వర్జిస్తే గృహస్థుకూ తపస్వికీ తేడా లేదు.

దిన ఫలాలు

శుక్రవారం -2-2-2018

మేషం: కుటుంబంలో సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. దూరప్రాంతాల నుంచి ఆసక్తికర సమాచారాన్ని అందుకుంటారు.

వృషభం: ప్రయాణాలలో తొందరపాటు పనికిరాదు. పనులు నెమ్మదిగా సాగుతాయి. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగ మిస్తారు. బంధువులతో ఏర్పడిన విభేదాలు సద్దుమనుగుతాయి.

మిథునం: కుటుంబం, బంధువులతో ఏర్పడిన చికాకులు కొంత వరకు తొలుగుతాయి. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం పనికిరాదు. దూరప్రాంతాల నుంచి శుభవార్తలు.

కర్కాటకం: కొత్తపనులకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తిచేస్తారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గణనీ యమైన అభివృద్ధి సాధిస్తారు. ఉద్యోగాలకు పదోన్నతులు లభిస్తాయి.

సింహం: కుటుంబసభ్యులతో ఏర్పడిన విబేధాలను పరిష్కరించుకుంటారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు తగదు. దూరప్రాంతాల నుంచి అందిన వార్త సంతోషాన్నిస్తుంది.

కన్య: బంధువులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. స్థిరాస్తి వృద్ధి చెందుతుంది. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఉద్యోగులకు ప్రోత్సాహం లభిస్తుంది.

తుల: మిత్రులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. చేపట్టిన పనులు నెమ్మదిగా సాగుతాయి. షేర్లు, స్థిరాస్తి క్రయవిక్రయాలలో స్వల్పలాభాలను పొందుతారు.

వృశ్చికం: కొత్త మిత్రులు పరిచయమవుతారు. కొత్త వ్యాపారాలు, ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. స్థిరాస్తి వివాదాలకు పరిష్కారం లభించడంతో కొత్త ఒప్పందాలు కుదురుతాయి.

ధనస్సు: నిరుద్యోగులు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ముఖ్యమైన వ్యవహారాలు, చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తిచేస్తారు. బంధువుల నుంచి శుభవార్తలు.

మకరం: ఆర్థికలావాదేవీలలో నిరుత్సాహం తప్పదు. శ్రమకు తగిన ఫలితం ఉండదు. చేపట్టిన పనులలో జాప్యం జరిగినా అతికష్టంతో పూర్తిచేస్తారు. ఒత్తిడులు తొలగిపోతాయి.

కుంభం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు. ఊహించని విధంగా అతిథులను కలిసి కీలక సమాచారం అందుకుంటారు

మీనం: కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. కొందరు తల్లిదండ్రుల నుంచి ధనలాభం పొందుతారు. షేర్లు, భూముల క్రమవిక్రయాలలో స్వల్పలాభాలు ఉంటాయి.

ఆరోగ్యం



కొవ్వును కరిగించే విటమిన్ ఇ ఆహారం..!

మనం ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని రకాల పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం తప్పని సరి అని అందరికీ తెలుసు. అయితే పోషకాల్లో కార్బొహైడ్రేట్లు, ప్రోటీన్లు, ఫ్యాట్స్, మినరల్స్‌తోపాటు విటమిన్లు కూడా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ క్రమంలోనే విటమిన్లన్నింటిలోనూ వేటికవే ఆరోగ్య సంరక్షణలో ముఖ్యపాత్ర పోషిస్తున్నా వాటిలో చెప్పుకోదగినది 'విటమిన్ ఇ'. ఇది లోపిస్తే అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. మరి మన శరీరానికి ఇ విటమిన్ ఏ విధంగా ఉపయోగపడుతుందో ఇప్పుడు తెలుసుకుందామా..!

1. 'విటమిన్ ఇ'కి కొవ్వును కరిగించే శక్తి ఉంది. ఊబకాయంతో బాధపడుతున్న వారు తరచూ విటమిన్ ఇ ఉన్న ఆహార పదార్థాలను తీసుకుంటే ఫలితం కనిపిస్తుంది.
2. యాంటీ ఆక్సిడెంట్లు ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండెకు ఎంతో మేలు చేస్తాయి. అంతేకాదు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను దూరం చేస్తాయి. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మతిమరుపు సమస్య ఉండదు. దృష్టి లోపం ఉన్నవారికి ఇ విటమిన్ ఆహారం చక్కగా పనిచేస్తుంది.
3. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. రక్తకణాల వృద్ధికి తోడ్పడుతుంది. నాళాల్లో రక్త ప్రసరణ సులువుగా జరుగుతుంది. మెనోపాజ్ దశలో ఉన్న మహిళలకు వచ్చే సమస్యలను నివారిస్తుంది.
4. పొడిచర్మం ఉన్నవారు విటమిన్ ఇ ఉన్న ఆహారాన్ని ఎక్కువగా తీసుకుంటే వారి చర్మం మృదువుగా మారుతుంది. ప్రధానంగా వయస్సు పైబడుతున్న వారు ఈ ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.
5. ఎదిగే చిన్నారులకు విటమిన్ ఇ ఉన్న ఆహారం కచ్చితంగా ఇవ్వాల్సిందేనని పోషకాహార నిపు ణులు చెబుతున్నారు. ఆకుకూరలు, పొద్దు తిరుగుడు, నట్స్, టమాట, గుమ్మడికాయ, చిలగడదుంప, రాక్‌ఫిష్, బొప్పాయి, బ్రోకోలి, అవకాడో వంటి వాటిల్లో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది.

చరిత్రలో ఫిబ్రవరి 2

1863 : ప్రముఖ తెలుగు రచయిత కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి జననం.
1925 : ప్రముఖ సాహితీకారుడు తిమ్మావజ్ఝల కోదండ రామయ్య జననం.
1927 : ఆంధ్రప్రదేశ్ కు చెందిన ప్రముఖ ఐ.సి.ఎస్. అధికారి సి. ఆర్. కృష్ణస్వామిరావు జననం.
1970 : ప్రముఖ బ్రిటీష తత్త్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ మరణం.
1971 : ఒంగోలు జిల్లా ఏర్పాటయింది. తరువాత దీని పేరును ప్రకాశం జిల్లా గా మార్చారు.
1978 : ప్రముఖ కవి,రచయిత, మొదటి జ్ఞానపీఠ పురస్కార గ్రహీత జీ శంకర కురుప్ మరణం.
1985 : శ్రీలంకకు చెందిన క్రికెట్ క్రీడాకారుడు ఉపుల్ తరంగ జననం.
2012 : తెలుగు సినిమా నిర్మాత, రచయిత అట్లూరి పుండరీకాక్షయ్య మరణం.
1902 : భారత స్వాతంత్ర్య సమరయోధుడు మోటూరి సత్యనారాయణ జననం. 1902, ఫిబ్రవరి 2 వ తేదీన కృష్ణా జిల్లా దొండపాడు గ్రామంలో పెద పిచ్చయ్య మరియు రత్తమ్మ దంపతులకు జన్మించారు. ప్రాథమిక విద్య అనంతరం తెలుగు, సంస్కృతం అభ్యసించాడు. వీరు ఆంధ్ర జాతీయ కళాశాలలో ఉన్నతమైన గురువుల వద్ద జాతీయ శిక్షణ పొంది హిందీ బాగా అభ్యసించారు. తర్వాత ఇంగ్లీషు, తమిళం, కన్నడం, మలయాళం, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ మొదలైన భాషలు కూడా నేర్చుకున్నారు. వీరికి రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక, ఐతిహాసిక, వైజ్ఞానిక, సాంకేతిక విషయాలలో లోతుగా ప్రవేశం ఉండేది. వీరు హిందీ ప్రచారంతో జీవితాన్ని ప్రారంభించి క్రమాభివృద్ధి పొందారు. మొదట సంఘటకులుగా, కార్యదర్శిగా, చివరకు 1938లో హిందీ ప్రచార సభకు ప్రధాన కార్యదర్శి అయి 1961 వరకు కొనసాగారు. ఆ సంస్థ ప్రథమ ప్రధాన కార్యదర్శి పండిత హరి హర శర్మకు కుడిభుజంగా ఉండి సహకరించారు. వారి దూరదృష్టి, అవగాహన వల్లనే ఈ సభ హిందీ సాహిత్య సమ్మేళనం, ప్రయాగవారి బంధనం నుండి విముక్తి పొంది 1927లో స్వతంత్ర సంస్థగా ఆవిర్భవించింది. వీరు ప్రధాన కార్యదర్శిగా ఉన్నంతకాలం దక్షిణ భారత హిందీ ప్రచార సభ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపదగినది. 1936లో ప్రచారసభకు 4 రాష్ట్రాలలో, 4 ప్రాంతీయ శాఖల నిర్మాణం వీరి దూరదృష్టిని నిరూపిస్తుంది. వీరు మహాత్మాగాంధీ, రాజేంద్ర ప్రసాద్ లకు అత్యంత విశ్వాస పాత్రులు. 1946లో జరిగిన సభ రజతోత్సవానికి బాపూజీ 12 రోజులు ఉండి సమావేశాలు జరిపించారు.

తిరుమల చరితామృతం

ఉద్యోగులతో ధర్మ ప్రచారం కష్టం

కారణాలు ఏమైనా, ఒక రకంగా, రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే తిరుమల తిరుపతి దేవస్థానాల ద్వారా ధర్మప్రచారం పెద్దఎత్తున జరిగిందని చెప్పాలి. కరుణాకరరెడ్డిగారు ఆలయ అధ్యక్షుడుగా వున్న రోజుల్లో ఎన్నో కొత్త ధర్మప్రచార పథకాలు ప్రారంభించగలిగాం. సలహాదారుగా నేను చేసిన ప్రతిపాదలన్నీ ఆమోదించడమే కాక,చాలా చిత్తశుద్ధితో ఆచరించడానికి ప్రోత్సాహాన్నిచ్చారు. అదే సమయంలో మొదట ఏపీవీఎన్ శర్మగారు, తర్వాత రమణాచారిగారు కార్యనిర్వహణాధికారిగా వుండి, ఎంతో ఉత్సాహంతో పట్టుదలతో ధర్మరక్షణ కార్యక్రమాలు చేసి హిందూ సమాజంలో మంచి చైతన్యాన్ని తెచ్చారు.

గ్రామగ్రామాల్లో భజన మండళ్ళు స్థాపించడం, తిరుమలలో అఖండ నామ సంకీర్తన,ఎన్నోసార్లు మెట్లోత్సవాలు పెట్టి, తిరుపతికి వేలాది భజనబృందాలను ఆహ్వానించడం, ఈ కార్యక్రమానికి ఒక నిర్దిష్టమైన రూపం తీసుకురావడానికి విశాఖజిల్లా 100 గ్రామాల్లో భాగవతుల ఛారిటబుల్ ట్రస్టు (బీసీడీ) ద్వారా ఊరూరా భజన మండళ్ల పథకం నడపడం, హిందూ సమాజంలో పేద మధ్యతరగతి కుటుంబాల వాళ్ళు, ఆర్భాటంగా పెళ్లిళ్లు చేయాల్సి వచ్చి అప్పుల పాలవుతున్న దృష్ట్యా 'కళ్యాణమస్తు' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి శ్రీనివాసుని కృపతో ఖర్చు లేకుండా సామూహిక పెళ్లిళ్ల చేసే పథకం ప్రవేశపెట్టడం, ఆలయానికి వచ్చి కళ్యాణాలు చేసుకోలేని వారికి, వారి ఊళ్లోనే కళ్యాణాలు దేవస్థానం వారు చేసే కార్యక్రమం కల్యాణోత్సవ కార్యక్రమం ప్రవేశపెట్టడం, దళితుల కోసం ప్రత్యేకంగా దళిత గోవిందం కార్యక్రమం మొదలుపెట్టి దళితవాడలలో స్వామి కళ్యాణాలు చేసి, సామూహిక భోజనాలు చేసే కార్యక్రమం, గ్రామాల్లో దళితులను ఆలయ ప్రవేశ చేయించడం, అస్పృశ్యత నివారించే కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టడం, ఇవికాక కౌశిక ద్వాదశినాడు దళిత వాడలలో రాష్ట్రమంతటా పురాణ ప్రవచన కళ్యాణ కార్యక్రమాలు చేయించడం అలానే, గిరిజన ప్రాంతాల్లో గోవింద కళ్యాణాలు, ప్రసార రథాలతో భక్తిచైతన్యయాత్రలు, కారాగారాల్లో గీతగోవిందం, వేద



పండితుల ఆరోగ్యరక్షణకి ఆయుష్మాన్‌భవ, వేదమాసోత్సవ కార్యక్రమాలు హరిజన, గిరిజనుల సంరక్షణలోవున్న, ఇతర ఆగమ ప్రకారం ప్రతిష్ఠకాని ఆలయాల నుండి పూజారుల్ని రప్పించి, ప్రత్యేకంగా అర్చనా పద్ధతులు నేర్పించడం ఇలా ఎన్నో ఎన్నో కార్యక్రమాలు ఇందులో చాలా కార్యక్రమాలు ధార్మిక సదస్సులో తీసుకొన్న నిర్ణయాల మేరకు అమలు చేయడం జరిగింది.

కరుణాకరరెడ్డి గారు పాలకమండలి అధ్యక్షులుగా వున్న రోజుల్లో సలహాదారుగా నేను ఆయనతో ధర్మప్రచారం గురించి విస్తృత చర్చలు చేయడం జరిగింది. ఈ చర్చలన్నీ, ముఖ్యంగా దేవస్థానాల కార్యనిర్వహణాధికారి శర్మగారితో చర్చించాకే చేసేవాడిని.. అనుభవంలో తెలిసింది. నెలజీతాలు తీసుకొనే దేవస్థానం ఉద్యోగులతో ధర్మప్రచార కార్యక్రమాలు సమర్థంగా చేయడం చాలా కష్టమని హిందూ సమాజంలోని ఆధ్యాత్మిక సంస్థలన్నింటినీ కలుపుకుపోయి కార్యక్రమాలు చేస్తే తప్ప ఉద్యమస్థాయిలో ధర్మప్రచారాన్ని తీసుకుపోవడం కష్టం. ముఖ్యంగా మఠాధిపతులు, పీఠాధిపతులు ఇతర హిందూ ధార్మిక సంస్థలు అన్నీ కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ మఠాలు, పీఠాలు, ఇతర సంస్థలు ఇంకే ఇతర నాకత్వాన్ని ఆమోదించే అవకాశం లేదు.

అది వరకు విశ్వహిందూ పరిషత్తు లాంటి సంస్థలు చాలా ప్రయత్నం చేసినా, ఆసంస్థలు రాజకీయ పార్టీలకు అనుబంధ సంస్థలుగా మారడం వలన, కొందరు మాత్రమే వారి నాయకత్వాన్ని ఆమోదించడం జరుగుతోంది. అందరూ ఆ సంస్థల నాయకత్వాన్ని ఆమోదించడానికి ముందుకు రావడం లేదన్నది స్పష్టంగా తెలుస్తోంది. రాజకీయాలకు అతీతంగా, అన్ని హిందూ సంస్థలను, పీఠాలను ఒక త్రాటిమీదకు తేవాలంటే తిరుమల తిరుపతి దేవస్థానాలకు మాత్రమే అవకాశం ఉంది. ఎందుకంటే అన్ని సంస్థలూ, హిందూ సమాజంలోని అన్ని వర్గాల వారూ, తిరుమల తిరుపతి దేవస్థానాలు (అంటే శ్రీవేంకటేశ్వరుని) నాయకత్వం ఆమోదిస్తారు కనుక.. అద్వైత విశిష్టాద్వైత, ద్వైత, శైవ, శాక్తేయ సంప్రదాయాల వాళ్లందరూ అనాదిగా, తిరుమల శ్రీనివాసుని భక్తులే, కనుక హిందూ సమాజం సంఘటితం చేయడానికి ఒక్క తిరుమల దేవస్థానాల వారికే సాధ్యం. దానితోపాటు,ఈదేవస్థానాలను మంచి ఆర్థిక స్తోమత వుంది. కొంత వ్యవస్థాగత కట్టుదిట్టాలు చేయగలిగితే, ధర్మప్రచారానికి, మతమార్పిడుల సమస్య పరిష్కారం చెయ్యడానికి అవకాశం ఉంది.

సంచలన వార్తాపత్రిక
లీడర్ అనకాపల్లి
విశాఖపట్నం
శుక్రవారం 2-2-2018

డైట్‌లో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి) పై వర్కుషాప్

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ పై జరిగిన వర్కుషాప్ బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా హెచ్ఓడి ఇసిఇ బివిఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐఓటి అనేది లేటెస్ట్ టెక్నాలజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. ప్రభాకర్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఎస్. ఈశ్వరరావు, పాలిటెక్నిక్ కో-ఆర్డినేటర్ సిహెచ్. రోహిణీకుమార్, రీసోర్స్‌పర్సన్స్ ఉమా మహేశ్వరరావు, బి.మహీదర్, వివిధ విభాగాధిపతులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

యల్లయ్య గ్రోయిన్‌ను పటిష్ట పరచాలి

వరద ముంపు నుంచి రక్షించాలి : మాజీ మంత్రి దాడి


అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్:
యల్లయ్యకాలువ గ్రోయిన్‌ల రక్షణగోడలు రెండు చోట్ల దెబ్బతిన్నాయని వీటిని తక్షణమే నిర్మించి తుమ్మపాల గ్రామాన్ని వరద ముంపు నుంచి గట్టెక్కించాలని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అన్నారు. గురువారం ఉదయం యల్లయ్యకాలువ, చెర్లోపలికాలువలను అఖిలపక్ష నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు, విశాఖ తాగునీటి అవసరాలకు శారదానీటిని తరలించడానికి గత ఏడాది జీవీఎంసీ అధికారులు, స్టీల్‌ప్లాంట్ అధికారులు ప్రయత్నించగా అప్పట్లో రైతు సంఘం నాయకులతో కలిసి నీటి తరలింపును అడ్డుకోవడం జరిగిందన్నారు. అదే కాకుండా 1989లో అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి నీటి తరలింపునకు శారదానదిలో నూతులను తవ్వగా దీన్ని కూడా రైతులు, రైతు సంఘాల తరపున అభ్యంతరం తెలిపి నీటి తరలింపును నిలుపుదల చేశామన్నారు. గత ఏడాది తరలిస్తున్నప్పుడు రైతు సంఘాల తరపున అడ్డుకున్నప్పుడు స్థానిక శాసనసభ్యులు సమక్షంలో వారు కొన్ని హామీలను ఇచ్చారన్నారు. ఈ హామీల్లో భాగంగా యల్లయ్య గ్రోయిన్ వద్ద వంకరగా ఉన్న సైఫాన్‌ను తిన్నగా చేయడానికి అంగీకరించారన్నారు. శారదానది నుంచి సైఫాన్ వరకు, సైఫాన్ నుంచి ఆర్ అండ్ బి బంగ్లా వరకు కాలువకు రెండు పక్కల రక్షణ గోడలు కడతామని ఇచ్చిన హామీని ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. పైగా ఉన్న కాలువలను పూడికలు తీయడంలోను, రైతులకు సాగునీరందించడంలోను నీటి పారుదలశాఖ అధికారులు, జీవీఎంసీ అధికారులు విఫలమయ్యారన్నారు. గ్రోయిన్ యొక్క రక్షణగోడలు చాలాచోట్ల దెబ్బతిన్నాయని ఇప్పటికీ కూడా వాటి నిర్వహణ బాధ్యత చేపట్టలేదన్నారు. మున్సిపల్ పరిధిలో ఉన్న సాగునీటి కాలువలను జీవీఎంసీ వారే నిర్వహించాలని అప్పటి జిల్లా కలెక్టర్ యువరాజ్ ఉత్తర్వులు కూడా జారీ చేశారన్నారు. అయినప్పటికీ జీవీఎంసీ అధికారులు కనీసం


పూడుకుపోయిన యల్లయ్యకాలువను పరిశీలిస్తున్న మాజీ మంత్రి దాడి వీరభద్రరావు

యల్లయ్య, చెర్లోపల్లి గ్రోయిన్ కాలువ పనులపై నిర్లక్ష్యవైఖరిని అవలంభిస్తున్నారన్నారు. 50 ఏళ్ల క్రితం హైకోర్టు కూడా ఇదే ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అయినప్పటికీ జీవీఎంసీ అధికారులు ఈ కాలువ పనులు నిర్వహణకు నోచుకోలేదని అన్నారు. ఇప్పుడు పరిశీలన చేయగా యల్లయ్య, చెర్లోపల్లి గ్రోయిన్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, వరదగట్టు పూర్తిగా కొట్టుకుపోయే పరిస్థితి ఉందన్నారు. అర్ అండ్ బి బంగ్లా వరకు సాగునీటి కాలువలను సర్వే చేయించి పూర్తిస్థాయిలో నీటిపారుదలశాఖ హద్దుల ప్రకారం రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌ను మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కోరారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ జేఈ రామకృష్ణ, సీపీఎం పట్టణ కార్యదర్శి ఎ.బాలకృష్ణ, సీపీఐ పట్టణ కార్యదర్శి వైఎన్ భద్రం, బీజేపీ నాయకులు గంగుపాం నాగేశ్వరరావు, రైతు నాయకులు విల్లూరి రాము, భీశెట్టి కృష్ణ అప్పారావు, బొడ్డపాటి చినరాజారావు, కొణతాల శ్రీనివాసరావు, రాపేటి తాతారావు, కాండ్రేగుల విశ్వేశ్వరరావు, శిలపరశెట్టి బాబి, కాండ్రేగుల రవికుమార్, పల్లెల గణేష్, కోన అప్పారావు, దొడ్డి సత్యఅప్పారావు, చదరం గోవింద్ పాల్గొన్నారు.

టీడీపీ నుంచి శ్రీరామ్మూర్తి సస్పెన్షన్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
అనకాపల్లి మండలం మాజీ ఎంపీపీ రొంగలివానిపాలెం గ్రామస్థుడైన రొంగలి శ్రీరామ్మూర్తి తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు తెలిపారు. గత కొన్ని రోజులుగా మీడియా ద్వారా తెలుగుదేశంపార్టీని, పార్టీ ప్రజాప్రతినిధులను వ్యక్తిగతంగా అభ్యంతరకర పదజాలంతో కించపరుస్తూ దూషించడాన్ని పార్టీ వ్యతిరేక చర్యగా పరిగణించి పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందన్నారు.. వీరు గత కొన్ని రోజులుగా తెలుగుదేశంపార్టీని


మాట్లాడుతున్న జగదీష్

విమర్శించే తీరును చూసి వీరికి షోకాజ్ నోటీసు కూడా జారీ చేయడమైందన్నారు. షోకాజ్ నోటీసుకు సమాధానం ఇచ్చిన తరువాత కూడా ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా పార్టీని, పార్టీ ప్రజాప్రతినిధులపై వ్యక్తిగతంగా అభ్యంతరకర పదజాలంతో విమర్శిస్తున్న తీరును తీవ్రంగా పరిగణించి వీరిని పార్టీ క్రమశిక్షణ చర్యల్లో భాగంగా తెలుగుదే శంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయడమైందని జగదీశ్వరరావు తెలిపారు.

4న జంగమ సంక్షేమ సంఘం మహాసభ

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్:
నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర జంగమ సంక్షేమసంఘం మహాసభ ఈ నెల 4న రాజమండ్రిలోని చందావారి సత్రంలో నిర్వహించనున్నామని సంఘం జాయింట్ సెక్రటరీ పతివాడ వరహామూర్తి తెలిపారు. గురువారం ఇక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర జంగమ సంక్షేమ సంఘం రెండవ వార్షికోత్సవం పురస్కరించుకొని రాష్ట్రస్థాయిలో ఉచిత వివాహ వేదికను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాలోని జంగమ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ, జంగమ కులస్తులకు ప్రత్యేక స్థానం కల్పించి ఆలయాల్లో అర్చకులుగా నియమించమని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. బీసీలో ఉన్న తమకు సమ న్యాయం కల్పించమని కోరనున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు అచ్చెంనాయుడు, మాణిక్యాలరావు, నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పలపాటి మారుతి వెంకట నాగలింగం, రాష్ట్ర బీసీ సంక్షేమసంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు, రాష్ట్ర


సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ సెక్రటరీ పతివాడ వరహామూర్తి

జంగమసంఘం నాయకులు పాల్గొం టారని తెలిపారు. విలేకరుల సమావేశంలో అధ్యక్షులు అనకాపల్లి గురులింగం, కార్యదర్శి సూర్యనారాయణ, అత్తిలి శ్రీనివాసరావు, లోకనాథం రఘురామ్, అత్తిలి మోహన్, కోరుకొండ నానాజీ, నందిగోపి మాస్టారు, శివకోటి మల్లిబాబు, నంది రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

2న గణపతి సచ్చిదానందస్వామి రాక

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్:
పట్టణంలోని సిరసపల్లి దత్త క్షేత్రం నందు గల శ్రీ చింతామణి గణపతి ఆలయానికి అవదూత దత్త పీఠాధిపతి పరమపూజ అభినవశుఖ మహర్షి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ ఈ నెల 2వ తేదీ సాయంత్రం రానున్నారు. ఈ విషయాన్ని ఆలయ నిర్వాహకులు మూర్తి, ఆంజనేయరాజులు గురువారం తెలిపారు. స్వామి వారి స్వాగతసభ అనంతరం అనుగ్రహాభాషణ నిర్వహించనున్నామన్నారు. మూడో తేదీన సంక్రణ చతుర్ధి సందర్భంగా శ్రీ చక్ర పూజలు, సర్వలోక కల్యాణార్థరం, సర్వ జీవరాశులను పరిరక్షించేందుకై అదే రోజు సాయంత్రం ఆర్టీపీప్ వద్ద హనుమాన్‌చాలీసా భారీ ఎత్తున నిర్వహించనున్నామన్నారు.



నాల్గో తేదీన స్టీల్‌ప్లాంట్ సీనియర్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో నాలుగు గంటలకు ఎంపీ హోల్ నందు నాద చికిత్స జరగనున్నదన్నారు. ఇటువంటి చికిత్సా కార్యక్రమం అతి తక్కువ చోట్లే నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి మనిషిలోను మానసిక రుగ్మతలు తగ్గించేందుకు దోహదపడ తాయన్నారు. సంపూర్ణ ఆరోగ్య సమాజాన్ని స్థాపించడం, పిల్లల్లోని జ్ఞాపకశక్తిని పెంపొందించుటకు, మంచి నడవడికకు బాటలు వేసి ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యమన్నారు. ఈ చికిత్సా కార్యక్రమానికి వెయ్యి మందిని మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుంద న్నారు. సచ్చిదానంద స్వామి, శ్రీ దత్త విజయానందస్వామి ఈ నెల ఐదో తేదీ ఉదయం వరకు సిరసపల్లి చింతామణి గణపతి దత్తక్షేత్రం నందు ఉంటారని తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన త్రినాథరావు మాస్టారు

మునగపాక, న్యూస్‌లీడర్:
అంకితభావంతో పనిచేసి ఉపాధ్యాయ వృతికే త్రినాథరావు మాస్టారు వన్నె తెచ్చారని పలువురు వక్తలు కొనియాడారు. మండలంలోని నాగులాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్సు ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన బంటు త్రినాథరావు, వెంకటలక్ష్మి దంపతులను గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ త్రినాథరావు మాస్టారు ఈ పాఠశాలలో ఎనిమిదేళ్లగా పనిచేస్తూ విద్యార్థులకు మంచి విద్యను అందించడంలో ఎనలేని కృషి చేశారని కొనియాడారు. అంకితభావంతో పనిచేసే ఎవరికైనా మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. అనంతరం పలువురు త్రినాథరావు మాస్టారు దంపతులను శాలువాలు, మెమొంటోలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యల్లపు వెంకట భాస్కరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డి శ్రీనివాసరావు, ఎంఈవో పద్మావతి, డీసీఎంఎస్ చైర్మన్ మహాలక్ష్మినాయుడు, ఎంపీటీసీ మళ్ల నాగ సన్యాసిరావు, స్కూలు కమిటీ చైర్మన్ ఎస్.సీతారామ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.కోటేశ్వరరావు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


త్రినాథరావు మాస్టారును సన్మానిస్తున్న దృశ్యం

అనకాపల్లి పట్టణ సీఐగా మురళీరావు



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: అనకాపల్లి పట్టణ సీఐగా వై. మురళీరావును నియ మిస్తూ డీఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన విశాఖ స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తున్నారు. ఇప్పటి వరకు ఇక్కడ సీఐగా ఉన్న సంపతిరావు విద్యాసాగర్‌ను వీఆర్‌కు బదిలీ చేశారు. మురళీరావుకు టాఫిక్ ఎస్ఐగా పనిచేసిన అనుభవం ఉంది. విద్యాసాగర్ 2016 జూలైలో పట్టణ సీఐగా బాధ్యతలు చేపట్టి సంవత్సరం ఏడు నెలలు పాటు పనిచేశారు. మురళీరావు మూడు రోజుల వ్యవధిలో బాధ్యతలు చేపట్టే అవకాశాలున్నాయి.

2న కార్మిక నిరసన దినాన్ని పాటించండి

ఏఐటీయూసీ ప్రధానకార్యదర్శి ఓబులేసు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల రెండున దేశవ్యాప్తంగా అన్ని కార్మికసంఘాలు నిరసనలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పడాల రమణ, వైఎన్ భద్రం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ, పెంటకోట సత్యనారాయణ, శ్రీరామదాసు అబ్బులు, డీఆర్ఎస్ ప్రసాద్, నిమ్మకాయల నర్సింహమూర్తి, కోరుబిల్లి శంకర రావు, సూర్యారావు, కాసుబాబు పాల్గొన్నారు.

2న పోలీసుస్టేషన్‌లో వాహనాల వేలం



మాడుగుల, న్యూస్‌లీడర్: ఈ నెల 2వ తేదీ శుక్రవారం మాడుగుల పోలీసుస్టేషన్‌లో వివిధ కేసులలో పట్టుబడిన 18 వాహనాలను బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని మాడుగుల ఎస్ఐ రాజాన ధనుంజయ్ గురువారం ఉదయం తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈ వేలంపాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

ప్రయాణికులకు తీరిన కష్టాలు

మాడుగుల, న్యూస్‌లీడర్: ఘాట్‌రోడ్డు జంక్షన్ నుంచి కింతలికి వెళ్లే ప్రధాన రహదారి కొన్ని సంవత్సరాలుగా పూర్తిగా శిథిలమై గోతులు ఏర్పడడంతో ప్రయాణం చేసేవారు, వాహనదారు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ పరిస్థితిని గమనించి టీడీపీ రూరల్ జిల్లా ఉపాధ్యక్షుడు అడ్డేపల్లి జగ్గారావు, పొంగలిపాక ఎంపీటీసీ ఉండూరు దేముడు, కింతలి సర్పంచ్ మైచర్ల సన్యాసిరావు, సాగరం సర్పంచ్ బుద్దాల రమణ వీరంతా ఈ సమస్యను అధికారుల దృష్టికి, జిల్లా మంత్రి అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకెళ్లడంతో మరమ్మతులకు రూ.18లక్షల నిధులు మంజూరయ్యాయి.

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

Minimum 1 week రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388

5% GST EXTRA

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300



WANTED

ఉద్యోగావకాశాలు
బ్యాంకుకు సంబంధించిన ఆఫీసులో (P/F Time) పనిచేయుటకు M/F
టెలికాలర్స్, మార్కెటింగ్ ఆఫీసర్స్, టీమ్ లీడర్స్ కావలెను. జీతం 10 వేలు నుండి
8142485443, 8919992357

వంటమనిషి & టెలికాలర్స్ కావలెను
ఏ బాదర బందీ లేని, ఇంటిలో వుండిపోయి వంట చేయుటకు వంట మనిషి మరియు టెలికాలర్స్ (F) కావలెను.
97035 39999
74165 82345

కావలెను
కూర్మన్నపాలెం, ఎం.వి.పి కాలనీ, పెదగంట్యాడ, గాజువాక ఏరియాలలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీకి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గంటల డ్యూటీ, మరియు లేడీ సెక్యూరిటీ కావలెను.
9441283936, 8522095122

WANTED
- PERSONAL ASSISTANT
- CASHIER
- PHOTO GRAPHER
- DESIGNER
- OFFICE ASSISTANT

93942 93547



EDUCATION

HOUSE FOR SALE
100Sq. Yards. South East Facing
HB Petrol Bunk Back Side, Marripalem Vsp.
93928 43246
93479 09062

HOME LOANS
ఆదాయంతో సంబంధం లేకుండా Home/Mortgage/ Business/ Loans (మీ ఆస్తి పై) అతి తక్కువ వడ్డీకి 5 రోజులలో లోను ఇవ్వబడును
SVL HOME LOANS
8886155155

కావలెను
Bajaj Electricals Service Centre లో పనిచేయుటకు మిక్సీలు, ఫ్యాన్లు, ఎయిర్‌కూలర్స్ రిపేర్ చేయగల ఫీల్డ్ టెక్నీషియన్స్ కావలెను.
జీతం : 6000/- నుండి 10,000/-
95331 12265
85002 63672

కావలెను
డైలీ శాలరీ 200/- నుండి 400/-
ఈ క్రింది స్టాఫ్ కావలెను
- శారీఫాల్స్, బ్లౌజులు కుట్టుటకు స్త్రీ - 1
- స్నాక్స్: బజ్జీలు, బొబ్బట్లు తయారు చేయడానికి -1
- ఐస్ క్రీమ్, మిల్క్‌షేక్ అమ్మడానికి -1

70757 11105

వెంటనే కావలెను
ఎటువంటి బాదరబందీ లేనివారు సీతమ్మధార ఏరియా లోని ఇంట్లో వుండి వంట చేసి ఇల్లు చూసుకొనుటకు వంటమనిషి కావలెను
98663 19393

కావలెను
SPR PROJECTS నందు వైజాగ్, విజయనగరం, శ్రీకాకుళం ఏరియాల్లో ఫుల్ / పార్ట్‌టైమ్ పనిచేయుటకు
సేల్స్ ఎగ్జిక్యూటివ్స్
సేల్స్ మేనేజర్స్ కావలెను.
నిరుద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇన్సూరెన్స్, చిట్‌ఫండ్ కంపెనీల ఏజెంట్లకు, గృహిణులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆకర్షణీయమైన ఇన్సెంటివ్, మరియు అలవెన్సులు ఇవ్వబడును.
95426 02288
98853 17228

కావలెను
రక్షణ్ బ్రాండ్ మసాల దినుసులు, మసాల పౌడర్లు, కారం, పసుపు, కుంకుమ మొ॥వి రూ॥ 5/-, రూ. 10/-, 25 గ్రా॥, 50 గ్రా॥, 100 గ్రా॥, 200 గ్రా॥, 500 గ్రా॥, 1 కేజీ పేకింగ్‌లలో మార్కెటింగ్ చేయకల్గిన అనుభవం గల వారు మరియు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో డిస్ట్రిబ్యూటర్లను నియమించి మార్కెటింగ్ చేయగలిగిన వారు సంప్రదించండి.
What's up Please.
ప్రసాద్- 96401 94777
కుమార్- 99485 45788
విశాఖపట్నం

RAMANUJAN & RAMAN
Opp.R.T.C. Complex, Visakhapatnam
98850 80592
2018 IIT-NEET-BITSAT-EAMCET CRASH COURSE COACHING

ADV WEB DESIGNING COURSE
INTERNET CONCEPTS, HTML, BOOTSTRAP, JAVASCRIPT, PHOTO SHOP,VB.NET&ASP.NET
JUST FOR 1000/-
2 MONTHES DURATION
95503 60835

విశాఖ రెంటల్ ఏజన్సీ
ఇల్లు అద్దెకు కావాలన్నా / ఇవ్వాలన్నా
రెసిడెన్షియల్, ఆఫీసు, షాపులు, బ్యాచిలర్స్, గొడౌన్స్, గెస్ట్‌హౌస్, షోరూమ్స్ అద్దెకొరకు మరియు ప్రోపర్టీ అమ్మాలన్నా/కొనాలన్నా సంప్ర॥
9030208392, 8008335248

TO-LET
సింగల్ బెడ్ రూమ్ ఫ్లాట్, గ్రౌండ్ ఫ్లోర్‌లో అన్ని సదుపాయాలతో మురళీనగర్ లో అద్దెకు కలదు. బ్యాచిలర్స్‌కు గాని వర్కింగ్ ఉమెన్స్‌కు గాని అనుకూలం.
8008683456, 0891-2725187

కావలెను
వెంకోజీ పాలెం
షీలానగర్
ఆటోనగర్
గాజువాక
శ్రీ నగర్
యందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
అర్హత : టెన్త్ (పాస్/ఫెయిల్)
హేమ శ్రీ దుర్గా సెక్యూరిటీ
96401 18899
81427 08899
81428 08899

కావలెను
ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు అనుభవం గల
దోశ మాస్టర్ జీతం : 13,500/-
వెయిటర్స్ జీతం : 6500/-
స్టాల్ బోయ్స్ జీతం : 9000/-
కటింగ్ మాస్టర్ జీతం : 9000 /- కావలెను.
అనుభవం తప్పనిసరి
దొండపర్తి జంక్షన్ విశాఖపట్నం
98663 23950
95532 26222

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759



WET CLOTHES HANGER
Ph:9849400823

PLOT FOR SALE
పైడి భీమవరం దగ్గర హైవే ఫేసింగ్ అప్రూవ్ లేఅవుట్ 25 ఎకరాల వెంచర్‌లో గేటెడ్ కమ్యూనిటీ గజం రూ.3900/- డైరెక్ట్ రిజిస్ట్రేషన్‌తో అమ్మబడును.
83328 23999

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ హోమియో చికిత్స
కొరకై సంప్రదించండి.
హోమియో క్లినిక్
డా. మోటూరి శ్రీరామకృష్ణ MD
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

2018 - 19 వార్షిక బడ్జెట్ - ముఖ్యాంశాలు

- మొబైల్ ఫోన్ల దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీ 15నుంచి 20శాతానికి పెంపు.
- వైద్య, విద్య సెస్సు 4శాతానికి పెంపు.
- వయోధిక పౌరుల ఎఫ్‌డీ, పోస్టాఫీస్ డిపాజిట్లపై టీడీఎస్ ఉండదు. రూ.50వేల వరకూ వర్తింపు.
- సీనియర్ సిటిజన్ల వైద్య ఖర్చులకు అదనపు రాయితీ రూ.60వేల నుంచి రూ.లక్షలకు పెంపు.
- వయోధిక పౌరుల బ్యాంకు డిపాజిట్ల ఆదాయంపై పన్ను పరిమితి పెంపు. రూ.50వేల వరకూ వర్తించని పన్ను.
- 2018-19 బడ్జెట్ అంచనా రూ.21.57లక్షల కోట్లు. ద్రవ్యలోటు 3.3శాతంగా ఉంటుందని అంచనా.
- వేతన ఉద్యోగులకు రూ.40వేల వరకు ప్రయాణ, వైద్య ఖర్చులకు స్టాండర్డ్ డిడక్షన్ వర్తింపు. సీనియర్ సిటిజన్లకు వైద్య ఖర్చులకు అదనపు రాయితీ. దీనివల్ల 2.5కోట్లమందికి లబ్ధి.
- వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితిలో ఎలాంటి మార్పు లేదు.
- చిన్న తరహా పాదరక్షలు, తోలు ఉత్పతుల తయారీ సంస్థల లాభాలపై ఆదాయ పన్ను రాయితీ.
- సహకార సంఘాల ద్వారా వ్యవసాయ ఉత్పాదక సంస్థలకు నూరుశాతం పన్ను రాయితీ.
- సైనిక సంపత్తి, ఆయుధాల తయారీలో స్వావలంబనకు ప్రయత్నం. ఆయుధాల తయారీ రంగంలో విదేశీ పెట్టుబడులకు ప్రోత్సాహం.
- అమృత్ పథకం కింద రూ.19,428 కోట్లతో 494 ప్రాజెక్టులు
- ప్రత్యక్ష పన్నుల్లో 12.6శాతం వృద్ధి. గత రెండేళ్లుగా ఆదాయపన్ను వసూళ్లలో భారీ పెరుగుదల
- దేశంలో పన్ను చెల్లింపుదారుల సంఖ్య 85.51కోట్లు. 40శాతానికి పెరిగిన పన్ను రిటర్నులు దాఖలు చేసే వారి సంఖ్య
- వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపుల కింద అదనంగా రూ.90వేల కోట్ల సేకరణ.
- 2017-18లో ద్రవ్యలోటు అంచనా జీడీపీలో 3.5శాతం
- 2017-18 సవరించిన బడ్జెట్ రూ.21.54లక్షల కోట్లు.
- ద్రవ్యోల్బణం ఆధారంగా ఐదేళ్లకొకసారి ఎంపీ వేతనాల్లో మార్పు.
- రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్ల వేతనాలు పెంపు. రాష్ట్రపతి గౌరవ వేతనం రూ.5లక్షలు. ఉపరాష్ట్రపతి గౌరవ వేతనం రూ.4లక్షలు, గవర్నర్ల గౌరవ వేతనం రూ.3.5లక్షలు
- ప్రతి వ్యాపార సంస్థకు యూనిక్ ఐడీ. సులభతర వాణిజ్యంలో పారదర్శకత కోసం ప్రతి వ్యాపార సంస్థకు గుర్తింపు.
- స్టాంప్ డ్యూటీల విధానం నుంచి బయట పడేందుకు రాష్ట్రాలతో సంప్రదింపులు. స్టాంప్ డ్యూటీల విషయంలో కొత్త విధానం
- పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం రూ.80వేల కోట్లు.
- కృత్రిమ మేధో రంగంలో పరిశోధనలు.
- క్రిప్టో కరెన్సీని ప్రభుత్వం అంగీకరించదు.
- 14 ప్రభుత్వ రంగ సంస్థలను స్టాక్‌మార్కెట్‌లో లిస్ట్ చేస్తాం.
- భారత్ నెట్‌వర్క్ కార్యక్రమం కోసం రూ.10వేల కోట్లు. గ్రామాల్లో 5లక్షల వైఫై రూటర్ల సదుపాయం.
- 900 కొత్త విమానాల కొనుగోలు. వంద కోట్ల ప్రయాణాలకు వీలుగా విమానాశ్రయాలు విస్తరణ.
- టోల్ ప్లాజాలో సులభతర ప్రయాణానికి వీలుగా ఎలక్ట్రానిక్ చెల్లింపులు.
- 2020 నాటికి 50లక్షల మంది యువతకు ఉద్యోగ నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ.
- క్రియాశీలకంగా లేని 56 విమానాశ్రయాలు ఉడాన్ పథకం కింద అభివృద్ధి.
- జీవన ప్రమాణాల మెరుగుదలకు పైలట్ ప్రాజెక్టు కింద 115 జిల్లాల ఎంపిక.
- 3600 కి.మీ. మేర రైల్వేలైన్ల పునరుద్ధరణ. 600 రైల్వే స్టేషన్ల అభివృద్ధి.
- అన్ని రైల్వే జోన్‌లు, రైళ్లలో సీసీటీవీలు, వైఫై సౌకర్యం. పెరంబూర్‌లో అధునాతన కోచ్‌ల నిర్మాణం.
- రవాణా రంగ కారిడార్ నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ.
- రైల్వేల్లో 18 వేల కి.మీ. డబ్లింగ్. రైలు పట్టాల నిర్వహణకు పెద్ద పీట. 4వేలకు పైగా కాపలాదారులు లేని గేట్ల తొలగింపు.
- ఇంటింటి తాగునీటి పథకానికి రూ.77,500కోట్లు.
- రోడ్లు, మౌలిక వసతులకు రూ.9.64లక్షల కోట్లు.
- రైల్వేలకు రూ.1.48లక్షల కోట్లు.
- ఆకర్షణీయ నగరాల పథకం కింద 99 నగరాల ఎంపిక వాటి అభివృద్ధికి రూ.2.04లక్షల కోట్లు.
- నమామి గంగ పథకం కింద 187 ప్రాజెక్టులు. 10 పర్యాటక కేంద్రాల అభివృద్ధి. పురావస్తుశాఖ కింద ఉన్న 110 కేంద్రాల అభివృద్ధికి కృషి.
- కొత్త ఉద్యోగాలు కల్పించే రంగాల్లో ప్రభుత్వం చెల్లించే ఈపీఎఫ్ 8.33శాతం నుంచి 12శాతానికి పెంపు. పెంచిన ఈపీఎఫ్ మూడేళ్ల పాటు అమలు.
- సరిహద్దుల్లో మౌలిక సౌకర్యాలకు ప్రాధాన్యత.
- గత మూడు సంవత్సరాల్లో ఉద్యోగ కల్పనకు ప్రాధాన్యత.
- వస్త్రపరిశ్రమ కోసం ప్రత్యేక ప్రోత్సాహకాలు. టెక్స్‌టైల్ రంగానికి రూ.7,140కోట్లు.
- ముద్ర యోజన కింద చిన్న పరిశ్రమలకు రుణాలు ఇచ్చే యోచన. రుణాల్లో 75శాతం మహిళలకు కేటాయింపు
- పీఎం జీవన్ బీమా యోజన ద్వారా రెండు కోట్ల కుటుంబాలకు లబ్ధి.
- జన్‌ధన్ యోజనలో భాగంగా 60వేల కోట్ల బ్యాంకు ఖాతాలకు బీమా సౌకర్యం వర్తింపు.
- దళిత సంక్షేమానికి కోసం రూ.56వేల కోట్లు. ఆదివాసీల సంక్షేమానికి రూ.32,508కోట్లు
- చిన్న, సూక్ష్మతరహా పరిశ్రమల కోసం రూ.3,790కోట్లు.
- ఆరోగ్య రంగానికి 1.38లక్షల కోట్లు.
- గ్రామీణ పారిశుద్ధ్య పథకానికి రూ.16,713కోట్లు.
- ప్రధాని సౌభాగ్య పథకంలో భాగంగా నాలుగు కోట్ల గృహాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు. సౌభాగ్య పథకానికి రూ.16వేల కోట్లు.
- అన్ని పంటలకు ప్రభుత్వం కనీస మద్దతు ధర.
- ప్రతీ పౌరునికి సమీపంలో వెల్‌నెస్ సెంటర్లు. వాటి ఏర్పాటుకు రూ.1200కోట్లు.
- మహిళా స్వయం సహాయక బృందాలకు రూ.75వేల కోట్లు.
- క్షయ రోగుల సంక్షేమం కోసం రూ.600కోట్లు. మూడు పార్లమెంట్ నియోజకవర్గాలకు ఒక కళాశాల ఏర్పాటు. 24 ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆస్పత్రులు
- రూ.330 ప్రీమియం చెల్లింపుతో 10 కోట్ల పేద కుటుంబాలకు రూ.5లక్షల వరకు ఆరోగ్య బీమా. దీనివల్ల 50 కోట్లమంది వినియోగదారులకు లబ్ధి.
- విద్యారంగంలో మౌలిక సౌకర్యాలకు రూ.లక్ష కోట్లు.
- 2017 జాతీయ ఆరోగ్య పథకంలో భాగంగా ఆయుష్మాన్ భారత్. ఆరోగ్య కేంద్రాలకు రూ.1200కోట్లు.
- ఆదివాసీ బాలలకు ఏకలవ్య పాఠశాలలు. వడోదరలో రైల్వే విశ్వవిద్యాలయం.
- బ్లాక్‌బోర్డు నుంచి డిజిటల్ బోర్డు: కార్యక్రమంలో భాగంగా డిజిటల్ విద్యా కేంద్రాలు.
- వ్యవసాయ రుణాలకు రూ.11లక్షల కోట్లు.
- జాతీయ జీవనోపాధి కార్యక్రమానికి రూ.5,750కోట్లు.
- గృహ నిర్మాణానికి ప్రత్యేక గృహనిర్మాణ నిధి. దేశవ్యాప్తంగా 55లక్షల గృహాల నిర్మాణానికి చర్యలు.
- ప్రధానమంత్రి గ్రామసడక్ యోజనతో మరిన్ని గ్రామీణ రోడ్ల అను సంధానం. 2022 నాటికి అన్ని గ్రామాల్లో పక్కా రోడ్ల నిర్మాణం
- ఉజ్వల యోజనలో భాగంగా 8కోట్లమంది గ్రామీణ మహిళలకు గ్యాస్ కనెక్షన్లు.
- ఢిల్లీలో కాలుష్య నివారణకు ప్రత్యేక చర్యలు
- మత్స్య శాఖ, పశుసంవర్ధక శాఖలకు రూ.10,000కోట్లు. జాతీయ వెదురు పరిశ్రమల కోసం రూ.1,290కోట్ల కేటాయింపు.
- కిసాన్ క్రెడిట్ కార్డులను ఇక నుంచి చేపలు, పశు పెంపకం దారులకు విస్తరిస్తాం.
- 42 మెగాఫుడ్ పార్కులను పటిష్టం చేస్తాం. ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లకు రూ.1400కోట్లు
- ఆపరేషన్ గ్రీన్ కోసం రూ.500కోట్లు.
- పర్‌ఫ్యూమ్స్, ఆయిల్స్ కోసం రూ.200కోట్లు.
- గ్రామీణ వ్యవసాయ మార్కెట్లకు రూ.2000కోట్లు. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహం.
- వ్యవసాయం దేశంలో ప్రధాన రంగం. క్లస్టర్ విధానంలో భాగంగా వ్యవసాయాభివృద్ధికి చర్యలు. హార్టీకల్చర్‌కు ప్రాధాన్యం.
- ఈ ఆర్థిక సంవత్సరంలో ఎగుమతులు 15శాతం పెరుగుతాయి.
- రాజకీయాలతో ప్రమేయం లేకుండా పనిచేస్తున్నాం. వ్యవసాయం, మౌలిక సౌకర్యాలు, ఆరోగ్య సంరక్షణలకు ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యం.
- 2022కు రైతుల ఆదాయాన్ని రెండింతలు చేయాలన్న ఆశయంతో ఉన్నాం. ఇందుకు అనుగుణంగా ప్రణాళికలు వేస్తున్నాం.
- డీబీటీ విజయవంతమైంది. లబ్ధిదారునికి వీలుగా రాయితీలు అందుతున్నాయి.
- సహజ వనరులను పారదర్శక విధానంలో కేటాయిస్తున్నాం. నిజమైన లబ్ధిదారులకు సబ్సిడీలు అందిస్తున్నాం.
- సులభతర వాణిజ్యం విధానంలో ఆర్థికవృద్ధి వేగంగా జరుగుతుంది.
- సంస్థాగత సంస్కరణల్లో పేదలకు లబ్ధి. ఈ సంస్కరణలతో బలీయమైన ఆర్థికశక్తిగా భారత్.
- ప్రపంచంలో ఏడో ఆర్థికశక్తిగా ఎదిగాం. త్వరలోనే ఐదో ఆర్థికశక్తిగా భారత్ అవతరించనుంది. 7.2-7.5 జీడీపీ ఎదుగుదల ఉంటుంది.
- పన్నుల విధానం జీఎస్‌టీలో సులభతరమైంది. పెద్దనోట్ల రద్దులో భారీగా ధనం వినియోగంలోకి వచ్చింది
- గత నాలుగేళ్లలో తీసుకొన్న చర్యల ఫలితంగా ఎఫ్‌డీఐ(విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరిగాయి.

సార్ వర్సెస్ స్టాఫ్

విజయనగరం, న్యూస్‌లీడర్:

నిన్నమొన్నటివరకు స్తబ్దుగా ఉన్న విజయనగరం పురపాలక సంఘం వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. కొత్త మున్సిపల్ కమిషనర్ రాకతో పురపాలనలో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. కొత్తగా వచ్చిన మున్సిపల్ కమీషనర్‌కు, సిబ్బందికి మధ్య చినికి, చినికి గాలి వానగా పరిస్థితులు మారి ప్రస్తుతం కమీషనర్ వర్సెస్ మున్సిపల్ సిబ్బందిగా మారింది. ప్రస్తుతం పుర పాలక సంఘంలో తుఫాను ముందు ప్రశాంతత చోటు చేసుకుంది. కొత్త కమిషనర్ ఏ.రవీంద్రర్‌కు, సిబ్బందికి మధ్య అసలు పడటంలేదు. ఇరువురూ రెండు వర్గాలుగా ఏర్పడి నువ్వా, నేనా అన్న ధోరణిలో ఢీకొంటున్నారు. వాస్తవానికి కమిషనర్‌కు, పాలకవర్గానికి మధ్య పొర పచ్చాలు రావటం సహజం. కొత్తగా వచ్చిన కమిషనర్ ఇక్కడి రాజకీయ వాతావరణానికి అనుగుణంగా సర్దుకోవడానికి కొంత సమయం పడుతుంది. ఈ లోగా జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. కానీ, విశేషం ఏమిటంటే..కొత్తగా వచ్చిన కమిషనర్‌కు, సిబ్బందికి మధ్య తీవ్ర అగాధమే ఏర్పడింది. పాలక వర్గంతో నిమిత్తం లేకుండా కమిషనర్, మున్సిపల్ సిబ్బంది మధ్య ప్రత్యక్షపోరు పతాకస్థాయికి చేరుకుంది.

కమిషనర్ గుస్సా: కమిషనర్ ఏ.రవీందర్ విజయనగరం పురపాక సంఘానికి రావటం వెనుక పెద్ద కథే నడిచింది. ఏర్పుటో కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టాల్సి ఉన్నప్పటీ సుదీర్ఘకాలం తర్వాత ఎట్టకేలకు విజయనగరంలో అడుగు పెట్టారు. విజయనగరానికి వచ్చేందుకు ముందునుంచే సుముఖంగా లేరు. ఇక్కడి రాజకీయ స్థితిగతుల కారణంగా ఒక అడుగు వెనకేసినట్లు అప్పట్లో గుసగుసలు విన్పించాయి. చివరకి కమిషనర్‌గా రాక తప్పలేదు. ఈ నేపథ్యంలో పాలకవర్గంతో కమిషనర్ ఎలావుంటారన్న దానిపై పలు ఊహాగానాలు ఏర్పడ్డాయి. కానీ, అందుకు భిన్నంగా విజయనగరానికి వచ్చీరాగానే కమిషనర్ దృష్టి సిబ్బందిపై పడింది. పాలకవర్గంతో కలిసిపోయినా, కమిషనర్ సిబ్బందిని కలుపుకోలేకపోతున్నారు. కమిషనర్ అడుగడుగునా సిబ్బంది పనితీరుపై తీవ్ర అసంతృప్తిని, అసహనాన్ని వ్యక్తంచేస్తూ వచ్చారు. ఇది కాస్త చినికి..చినికి గాలివానగా మారింది. విభాగాల వారీగా అధికారులు, సిబ్బంది పనితీరుని నిశితంగా పరిశీలించటం ప్రారంభించారు. ప్రతీ దస్త్రాన్ని డేగకళ్ళతో పరిశీలించడం సహజంగానే అధికారులని, సిబ్బందిని ఇరకాటంలో పడేసింది. అంతేకాదు, ఒకడుగు ముందుకేసిన కమిషనర్ కొంతమంది సిబ్బందిపై బహిరంగంగానే అసంతృప్తిని వ్యక్తం చేయడం గమనార్హం. ఇటీవల కాలంలో చోటుచేసుకున్న కొన్నిపరిణామాలు సిబ్బందిని సైతం ఆలోచనలో పడేసాయి. ఇంజనీరింగ్ విభాగంలో ఒక టెక్నికల్ అసిస్టెంట్ మొహం పైకే దస్త్రాన్ని విసిరివేయడం, మున్సిపల్, హెల్త్ ఆఫీసర్‌కు క్లాస్‌పీకడం, ఒక గుమస్తాపై అక్షింతలు వేయడం తదితర సంఘటనలు వాతావరణాన్ని వేడెక్కించాయి. అమీతుమీ: దరిమిలా సిబ్బంది సైతం కమిషనర్‌పై తిరుగుబావుటా ఎగరేసేందుకు సిద్ధపడినట్లు సమాచారం. అడుగడుగునా ప్రశ్నిస్తూ, ఏ పనిచేసినా వేలెత్తిచూపిస్తున్న కమిషనర్ తీరుపై అటు అధికారుల్లో, ఇటు సిబ్బందిలో తీవ్ర అసహనం అంతకంతకూ ఎక్కువవుతోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే తమ సేవలకీ గుర్తింపు లేకుండా పోతుందని సిబ్బంది వాపోతున్నారు. నియమనిబంధనల విషయంలో కూడా కమిషనర్ భిన్నవాదనని విన్పించడం సిబ్బందికి దిక్కుతోచని పరిస్థితి కల్పిస్తోంది. సిబ్బంది తయారుచేసే ప్రతీ దస్త్రంపై కమీషనర్ ఏదోక కొర్రి వేయడం, దానిపై సిబ్బందిని పదిమందిలో నిలదీసి కడిగేయడం వారు జీర్ణించుకోలేకపోతున్నారు. అయినదానికీ కానీదానికీ కస్సు బుస్సు కమిషనర్‌తో అమీతుమీ తేల్చుకుందుకే ఉద్యోగులందరూ నిర్ణయించుకున్నట్లు భోగట్టా. ఇందుకు అవసరమైతే వర్క్ టూ రూల్ చేపట్టాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. నిన్నటివరకూ పురపాక సంఘం నాలుగుగోడల మధ్య నలుగుతున్న ఈ వ్యవహారం రెండు మూడు రోజుల్లో రచ్చకెక్కిన ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు.

భజన బడ్జెట్

(మూడవ పేజీ తరువాయి)

ప్రవేశించింది.అయితే బడ్జెట్ అంశాలను వివరిస్తున్నప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ పలు మార్లు బల్ల చరిచారు. కానీ బయట జనాలు మాత్రం పెదవి విరిచారు.

వ్యవసాయానికి...

గ్రామీణ వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తామని జైట్లీ తెలిపారు. రైతుల సంక్షేమానికి కృషి,, వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడం, పంటల మద్దతు ధరకు కృషి, రైతుల ఉత్పాదకతను పెంచేలా చర్యలు తీసుకోవడం, వంటి వాటితో 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు. సేంద్రియ వ్యవసాయానికి అత్యంత ప్రాధన్యతతో పాటు, మహిళలను సేంద్రియ వ్యవసాయం దిశగా ప్రోత్సాహిస్తామన్నారు. గ్రామీణ వ్యవసాయ మార్కెట్లకు 2 వేల కోట్లు కేటాయిస్తున్నట్టు తెలిపారు. రైతుల కోసం జిల్లాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేస్తామన్నారు. విధానాల సరళీకరణ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహానికి చర్యలు చేపడతామన్నారు. రైతులతో పాటు, పాడి రైతులు, ఆక్వారైతులను కలుపుకొని అందరికీ కిసాన్ క్రెడిట్ కార్డులు ఇస్తామని తెలిపారు. మరోపక్క ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు 14 వందల కోట్లు, ఆహార శుద్ధి రంగానికి 14 వందల కోట్లు కేటాయించారు. పశుసంవర్ధక, ఆక్వా అభివృద్ధికి 10 వేల కోట్లు కేటాయిస్తున్నట్టు చెప్పారు. ఆపరేషన్ గ్రీన్ కోసం ప్రత్యేకించి 500 కోట్లు కేటాయించారు.

ఆరోగ్యానికి ప్రాధాన్యం..

నిరుపేదల ఆరోగ్యం, సంక్షేమానికి మరిన్ని ప్రోత్సాహకాలు ఈ బడ్జెట్‌లో అందించారు. దేశ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం జాతీయ ఆరోగ్య విధానాన్ని ప్రవేశ పెడుతున్నట్టు జైట్లీ చెప్పారు. ఆయుష్మాన్ భవ భారత్ పథకం కింద అందరికీ ఆరోగ్యం వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొత్తం 50 కోట్ల మందికి లబ్ధి చేకూరేలా 10 కోట్ల కుటుంబాలకు ఏటా 5 లక్షల వరకు ఉచిత వైద్య సహాయాన్ని అందించనున్నట్టు పేర్కొన్నారు. వెల్‌నెస్ సెంటర్ల కోసం రూ.1200 కోట్లు కేటాయించారు. ప్రతి మూడు పార్లమెంటు నియోజకవర్గాలకు ఒక ఆసుపత్రి, ఒక మెడికల్ కళాశాల ఉండేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. క్షయవ్యాధి మరణాలు పెరుగుతున్న నేపథ్యంలో రూ. 600 కోట్లతో క్షయవ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించే పథకం ప్రవేశపెడుతున్నట్టు చెప్పారు.

వివిధ పథకాల ప్రయోజనాలను ప్రస్తావిస్తూ.... సౌభాగ్య పథకంతో లక్షల ఇళ్ళలో వెలుగు నింపామని జైట్లీ చెప్పారు. పథకాల ప్రయోజనాలను నేరుగా లబ్ధిదారులకే అందేలా తీసుకున్న చర్యలు మంచి ఫలితాలిచ్చాయన్నారు. స్వచ్ఛ భారత్ అభియాన్ ద్వారా ఎంతో ప్రయోజనం ఒనగూరిందని చెబుతూ, శౌచాలయాల ఏర్పాటు ద్వారా మహిళల హుందాతనం కాపాడబడుతోందన్నారు. విద్యావ్యవస్థ ప్రమాణాల పట్ల ఆందోళన వ్యక్తం చేసిన జైట్లీ ఇంటిగ్రేటెడ్ బి.ఈడీని తీసుకువస్తున్నట్టు చెప్పారు.

TODAY CLASSIFIEDS

లెక్చరర్ల శిక్షణా సంస్థ
ఐఐటీజెఇ-అడ్వాన్స్/మెయిన్స్ & నీట్ లెక్చరర్లకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ & జువాలజీ లందు కంటెంట్ శిక్షణ + స్పోకెన్ ఇంగ్లీష్ + స్పోకెన్ హిందీ + స్పీడ్ మ్యాథ్స్‌లందు 75 రోజులు, 700 గంటలు ప్యాకేజీ ట్రైనింగ్ (హైదరాబాద్) బలరాం
94402 79283
98855 26890

కావలెను
ఇంటర్ నెట్ / జిరాక్స్ షాపులో పనిచేయుటకు స్టాఫ్(పార్ట్ టైం)కావలెను టైమింగ్స్ 6pm to10pm
SAI SREE INTERNET
Maddilapalem, Visakhapatnam
7036022778, 9247180040


Harika కారం పొడులు
కరివేపాకు కారం, ఇడ్లీ కారం, కాకరకాయ కారం అవిశల కారం నల్లకారం, కూరకారం, వెల్లుల్లి కారం, మునగాకు కారం etc
Kasyap, Vijetha Super Marketsలలో లభించును.
INTERESTED BUSINESS PEOPLE PLEASE CONTACT
92465 35111

కావలెను
విక్రాంత్ సెక్యూరిటీ అచ్యుతాపురం బ్రాండెక్స్ నందు సెక్యూరిటీ గార్డుగా పనిచేయుటకు స్త్రీ / పురుషులు కావలెను. అనుభవం మరియు ఇంగ్లీషులో మాట్లాడగలిగిన సూపర్ వైజర్ కావలెను. 8గ॥ డ్యూటీ, యలమంచిలి, పరవాడ, అనకాపల్లి వారికి ప్రాధాన్యత.
91001 03012
86391 77096

వెంటనే కావలెను
ప్రముఖ బ్యాంక్ సెక్టార్‌లో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయుటకు ఆధార్ కిట్ మరియు ఆధార్ సూపర్‌వైజర్ సర్టిఫికేట్ కలిగిన ఆపరేటర్స్ విజయనగరం, శ్రీకాకుళం, వైజాగ్ (విశాఖపట్నం) వారు జిల్లాల వారీగా వెంటనే సంప్రదించగలరు.
Contact No:
93988 40690
08654226690
89193 67021

CHANGE OF NAME
I, ANUPOJU SAI MANOHAR BALU (Old Name) S/o. Anupoju Prasad residing at D.No.19149/3, Chandra Nagar, Gopalapatnam, Vizag-27 shall be henceforth known as My Name is ANUPOJU SAI MANOHAR BALU MATSA (New Name)

శివరాత్రి యాత్రలు
10-2-18 : 15రోజులు 9 జ్యోతిర్లింగాలు టిక్కెట్టు : రూ.18,500
10-2-18 : 9రోజులు 9 రోజులు కాశీలో నిద్ర, టిక్కెట్టు : రూ.12,500
10-2-18 : 9రోజులు కాశీ, గయ, ప్రయాగ, టిక్కెట్టు : రూ.9,500
28-3-18 : 10రోజులు నేపాల్, ముక్తినాథ్, టిక్కెట్టు : రూ.23,500
5-5-18 : 18రోజులు టిక్కెట్టు : రూ.22,500 బదరీ, కేదార్, గంగోత్రి, యమునోత్రి.
11-5-18 : 12రోజులు బదరీ, కేదార్, నైనితాల్
త్వరలో అమర్‌నాథ్, సింగపూర్, మలేషియా యాత్ర
ఏ యాత్రకైనా మమ్ములను సంప్రదించండి



కొణతాల నూకేశ్వరరావు
అయ్యప్ప టూర్స్ & ట్రావెల్స్
93931 29281
98480 11028

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ
విశాఖపట్నం
శుక్రవారం 2-2-2018

6 నుంచి రెవెన్యూ రికార్డుల స్వచ్ఛీకరణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఈ నెల 6నుంచి రెవెన్యూ రికార్డుల స్వచ్ఛీకరణ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు జాయింట్ కలెక్టర్ జి.సృజన తెలిపారు. 2017 అక్టోబర్ 20వ తేదీ నుంచి మొదలుపెట్టడం జరుగుతుందని, జన్మభూమి కార్యక్రమం వలన కొద్దిరోజులు ఆగిందని తిరిగి 6నుంచి మొదలుపెట్టాల్సిందిగా రెవెన్యూ అధికారులను ఆమె ఆదేశించారు.



ప్రభుత్వ ఆదాయం కాపాడటమే ధ్యేయం

విజలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ అనురాధ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని కాపాడటమే తమ ధ్యేయమని విజలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డైరెక్టర్ జనరల్ ఎ.ఆర్.అనురాధ అన్నారు. నగరంలోని ఎంవీపీ కాలనీలో గల వుడా షాపింగ్ కాంప్లెక్స్‌లో రీజనల్ విజలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం కార్యాలయాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వానికి వచ్చే ఆదాయం నష్టపోకుండా చూడటం తమ విభాగం కర్తవ్యమని తెలిపారు. రోడ్లు, బిల్డింగ్‌ల నాణ్యత, అక్రమ నిల్వలపై దాడులు చేసి తద్వారా ప్రభుత్వ ఆదాయం కాపాడుతామన్నారు. పోలీసు, రెవిన్యూ, ఇంజనీరింగ్, తదితర శాఖల అధికారులతో తమ విభాగం పనిచేస్తుందని అనురాధ తెలిపారు. ప్రభుత్వానికి ఆదాయం రాబట్టడంలో రాష్ట్రంలో విశాఖ రీజియన్ మొదటి స్థానంలో వుందని తెలిపారు. అయితే ఇంతవరకు విజలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి సరైన కార్యాలయం లేక కొంత ఇబ్బందులు ఎదరయ్యేవన్నారు. ఈ విషయంపై వుడా అధికారులతో చర్చించి ఎంవీపీలో గల వుడా షాపింగ్ కాంప్లెక్స్‌లో తమ విభాగం కార్యాలయం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయడం కోరమైందని తెలిపారు. వుడా అంగీకరించడంతో వుడా షాపింగ్ కాంప్లెక్సులో అన్ని వసతులతో తమ కార్యాలయం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ యోగానంద్, జీవీయంసీ కమిషనర్ హరినారాయణన్, విజలెన్స్ ఎస్పీ కోటేశ్వరరావు, జాయింట్ కమిషనర్ నాగేంద్రకుమార్ జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్, శ్రీకాకుళం జిల్లా విజలెన్స్ ఎస్పీ బాలకృష్ణ, పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డీజీ అనురాధ

ఏడవ వేతన డిమాండ్లను పరిష్కరించాలి

ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: సెవెన్త్‌పే కమిషన్ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ జిఎస్ఆర్ మూర్తి డిమాండ్ చేశారు. ఈస్ట్ కోస్ట్ ఆల్ డివిజన్ క్వార్టర్ ఆదేశాలు మేరకు గరువారం డీఆర్ఎం కార్యలయం దరి ధర్నా చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 29వ తేదీ నుండి ఫిబ్రవరి 2 వరకు వివిధ నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కేంద్రప్రభుత్వం రైల్వే కార్మికులు సమస్యలు పరిష్కరించే వరకు దశలవారిగా తమ గోడును నిరసలు ద్వారా విలపించనున్నామన్నారు. న్యూ పెన్షన్ స్కీమ్, బెట్ సోర్సింగ్ పోస్టలును భర్తీ చేయాలన్నారు. రైల్వే క్వార్టర్స్‌ల అభివృద్ధి చేయాలన్నారు. ఎలక్ట్రికల్ సదుపాయాలు, అప్ డేట్ ఫెసిలిటీస్, త్రాగు నీరు వంటి మౌళిక వసతులు కల్పించాలన్నారు. మంచి నాణ్యమైన వైద్యం రైల్వే ఆసుపత్రిలలో అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. తదితర 12 డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. జోనల్ అధ్యక్షుడు బి. దామోదరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఏకె. పాఢీ, ఉపాధ్యక్షుడు వి.ఎస్. చక్రవర్తి, ఎం. రవి, ఎస్. డి. రాజు, బి. సోమేశ్వరరావు, ఈ. సుధీర్‌కుమార్, బి.వి.రమణ, కె. సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న రైల్వే కార్మికులు

నా ఇల్లు కబ్జా చేసేశారు

- ఎస్ఐ గణేష్ అండతోనే ఇదంతా
- సీపీ ఆదేశాలు బేఖాతర్
- బాధితుడు ప్రకాష్



ఇంటి పత్రాలు చూపిస్తున్న బాధితుడు ప్రకాష్

విశాఖసిటీ, న్యూస్‌లీడర్: తనకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇల్లును తెలుగుదేశం పార్టీ 28వవార్డు అధ్యక్షుడు బంటుపిల్లి సూర్యనారాయణ తన అనుచరులతో వచ్చి కబ్జా చేశాడని బాధితుడు మజ్జి ప్రకాష్ తెలిపాడు.గురువారం వీజేఎఫ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2012లో మధురవాడ పరదేశీపాలెంలో జెఎన్ఎన్ యూఆర్ఎం పథకం ద్వారా బ్లాక్‌నెంబర్ 4, ఫ్లాట్‌నెంబర్ 6, మంజూరైందన్నారు.ఇల్లు మంజూరైన సమయం నుంచి గత నవంబర్ వరకూ తన కుటుంబంతో అదే ఇంట్లో జీవ నం సాగిస్తున్నానని, గత నవంబర్‌లో తన తల్లి అనారోగ్య కారణం చేత ఆసుపత్రులకు తిరగడం వలన ఇల్లు తాళం వేసి వచ్చేసానన్నాడు.ఇదే అదునుగా సూర్యనారాయణ, పిల్లి పాపారావు, డింగుబాబులు తన ఇంటి తాళాలు పగులగొట్టి రమణ అనే వ్యక్తికి అద్దెకు ఇచ్చేశారని,ఇదేం అన్యాయమని ప్రశ్నించగా నీదిక్కున్న చోట చెప్పుకో ఇంట "వద్దకు వస్తే చంపేస్తాం అని బెదిరిస్తున్నారన్నారు. ఈవిషయమై స్థానిక ఎస్ఐ గణేష్, మంత్రి గంటా శ్రీనివాసరావుల వద్దకు వెళ్ళినా న్యాయం జరగలేదన్నాడు. సీపీ యోగానంద్‌కు ఫిర్యాదు చేయగా ఎస్ఐ గణేష్‌ని తక్షణమే ఇల్లు అప్పగించాలని ఆదేశించారన్నారు.ఎస్ ఆదేశాల మేరకు జనవరి 30తేదీన తన ఇంటికి విద్యుత్ మీటర్ అమర్చేందుకు వెళితే సదరు కబ్జాగ్యాంగ్ రౌడీలను పెట్టి కొట్టించారన్నారు.ఎస్ఐ న్యాయం చేయకపోగా కబ్జాకోరులకు కొమ్ముకాస్తున్నారని సీపీ ఆదేశాలను బేఖాతర్ చేశారని బాధితుడు వాపోయాడు. ఈ విషయమై మరలా సీపీని కలుస్తామన్నాడు.ఈమీడియా సమావేశంలో బాధితుడు తల్లి రాజమ్మ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మెస్ బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ వెంకటరెడ్డి



ధర్నా చేస్తున్న మెస్ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: నెలలు తరబడి పెండింగ్‌లో వున్న బిల్లులను తక్షణమే చెల్లించాలని లేనిపక్షంలో దేశవ్యాప్త ఇన్‌డెఫినెట్ స్ట్రైక్‌కు దిగుతామని మెస్ బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ జి. వెంకటరెడ్డి హెచ్చరించారు. గరువారం స్టేషన్‌రోడ్డు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ఎంఇఎస్ బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా 72 బ్రాంచ్‌ల్లోని మెస్ (ఎంఈఎస్) పనులు నిర్వహిస్తున్నామన్నారు. కాని సకాలంలో బిల్లులు మాత్రం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్నాళ్ళుగా వున్న ఈ సమస్యలను కమాండ్ చీఫ్ ఇంజినీర్స్ ఇంజనీర్ ఇన్ చీఫ్ హెడ్ క్వార్టర్స్ స్థాయి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. వారితో పాటు రక్షణ శాఖ మంత్రి అధ్యక్షుడు ఎస్. హెచ్. ప్రవీన్ మహానా, గౌరవ ప్రధాన కార్యదర్శి బల్బీర్ సింగ్ విజజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఫైనాన్స్ పరిస్థితులను తెలియజేశామన్నారు. బిల్లులు జాప్యం కారణంగా వర్కర్ల వేతనాలు చెల్లింపులు తదితర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికి తమ బకాయిలు చెల్లించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ కార్యదర్శి మంగపతిరావ్, అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైల్వేజోన్‌పై పోరాటం ఉధృతం చేస్తాం

చివరి బడ్జెట్‌లోనైనా కేంద్ర ప్రభుత్వం హామీ అమలు చేయాలి : మళ్ళ విజయప్రసాద్



శిబిరంలో మాట్లాడుతున్న మళ్ళ విజయప్రసాద్

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: విశాఖకు ప్రత్యేక రైల్వేజోన్ ఏర్పాటు చేసేవిధంగా చివరి బడ్జెట్‌లోనైనా ప్రకటిం చకపోతే ఉద్యమంతీవ్రతరం చేస్తామని వైసీపీ నాయకులు, నగర అధ్యక్షుడు మళ్ళ విజయప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి గురు వారం విశాఖ రైల్వేజోన్, విభజన హామీలు నేరవేర్చాలని కోరుతూ నగర వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో విశాఖ రైల్వేసాధన దీక్ష చేపట్టారు. ఈమేరకు మళ్ళ విజయ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్ర ప్రదేశ్‌ని చీకటి మయంగా మార్చాయన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయలేకపోయాయని అన్నారు. విశాఖ ప్రత్యేక రైల్వేజోన్ ప్రకటిస్తామని ఉత్తరాంధ్ర ప్రజలకు ఆశలు జల్లి నాలుగు బడ్జెట్‌లలో కూడా మొండిచెయ్యి చూపిందారని ఆగ్రహాం వ్యక్తం చేశారు. వాల్తేర్ డివిజన్ నుండి అత్యధి కంగా ఆదాయం, రైల్వేలైన్లు, జోన్ కావాల్సిన అన్ని అర్హత లు వున్నప్పటికి మనకు ఇవ్వవలిసిన దానిపై రాజకీ యాలు చేస్తూ మభ్యపెట్టడం సరికాదన్నారు. గతంలో రైల్వేజోన్ పై అన్ని పార్టీలు ముక్తకంఠంతో ఇవ్వాలని అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టినప్పటికి కేంద్రప్రభుత్వం మాత్రం కనీసం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వైసీపీ ఆధ్వర్యంలో జోన్ సాధనకు రాస్తారోకోలు, రైలు రోకోలు, నిరసనలు ద్వారా ప్రజల డిమాండ్‌ను ప్రభు త్వానికి తెలయపరిచేలా అనేక ఆందోళనలు చేసిందన్నా రు. తెలుగుదేశం ప్రభుత్వం కేంద్రానికి తొత్తుగా వుండ టంతో ఆంధ్రాకు రావాల్సిన ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీలు, పోలవరం ప్రాజెక్ట్ నిధులు, రైల్వేజోన్, విభజన చట్టంలో హామీలు ఏ ఒక్కటి కూడా రాకపోయిన ప్రశ్నించలేని పరిస్థితిలో చంద్రబాబు వున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర విభజనలో వెనకబడిన ఏపీకి రావాలసిన వాటిపై వైసీపీ పోరాటం ఉధృతం చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పార్లమెంట్ అధ్యక్షుడు తైనాల విజయకుమార్, వంశీ కృష్ణ యాదవ్, గుడివాడ అమర్‌నాధ్, కర్ణందర్మశ్రీ, గొల్ల బాబురావు, కోలాగురువులు, తిప్పల నాగిరెడ్డి, వరుద కళ్యాణ్, సత్తిరామకృ ష్ణారెడ్డి, జాన్‌వెస్లీ, ఫక్కిదివాకర్, హనూక్, వసుపులేటి ఉషాకిరణ్, రవిరెడ్డి, కొయ్యప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోర్టుకెక్కిన రెవెన్యూ లీలలు

3వ పేజీ తరువాయి)

ఆశ్చర్యపోయేలా చేసింది. వందల కోట్ల విలువైన భూముల రికా ర్డులు తారుమారైపోతుంటే చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ సిబ్బంది తిరో గసి నేరస్తులకు వత్తాసుగా మారడం ప్రస్తుతం సంచలనం రేపుతోంది. నగరంలోని మర్రిపాలెం, కప్పరాడలో గల విలువైన ప్రభుత్వ భూమికి రికా ర్డులు తారుమారు చేసి కొందరు ఆక్ర మించుకున్నారు. ఈ విషయంలో రెవె న్యూ సిబ్బంది పూర్తి సహకా రం అం దించారన్న ఆరోపణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. అయితే తారు మారైన రికా ర్డులకు కాపలా కాసే విష యంలో రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో వ్యవ హరించడం వలన విషయం హైకోర్టు దాకా వెళ్లింది. సర్వే నెంబరు 57/3,4,5, 58, 59/1,2,3, 66/1, 2,3,4, 58/1, 41/1,2 గల భూములకు సంబంధించి రెవెన్యూ సిబ్బంది సాయంతో కొందరు రికార్డులు తారుమారు చేసి తమ పేరు మీదకు మార్చుకున్నారు. వీటిలో కొన్ని భూములకు క్రయవిక్రయాలు కూడా జరిగినట్టుగా తెలుస్తోంది. అయితే లక్ష్మినారాయణ అనే వ్యక్తి ఆ భూములకు సంబంధించిన వివరాలను కోరుతూ రెవెన్యూ శాఖను సమాచార హక్కు చట్టం ద్వారా కోరారు. కానీ అప్పటికే భూబకాసురులతో జోడీ కట్టిన రెవెన్యూ అధికారులు సదరు సమాచారం ఇవ్వడానికి నిరాకరించారు. ఎన్ని సార్లు అర్జీ పెట్టుకుంటే అన్ని సార్లు వాటిని బుట్టదాఖలు చేశారు తప్పితే సమాధానం ఇవ్వలేదు. దాంతో లక్ష్మినారాయణ స.హ.చట్టం కమిషన్‌ను ఆశ్రయించగా ఆయనకు అవసరమైన సమాచారం అందించాలని జిల్లా రెవెన్యూ యంత్రాగానికి ఆదేశాలు జారీ అయ్యాయి. అయినా సరే ఇక్కడి అధికారులు మాత్రం సమాచారం ఇచ్చేందుకు ససేమిరా అనడంతో చేసేది లేక హైకోర్టును ఆశ్రయించారు. జిల్లా రెవెన్యూ అధికారుల తీరుపై వాదనలు విన్న న్యాయస్థానం అచ్చెరువొందక తప్పలేదు. కేసును విచారించిన న్యాయమూర్తి రామలింగేశ్వరరావు పూర్తి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ వెంటనే ఆయా భూములకు సంబంధించిన వివరాలను సమాచార హక్కు చట్టం ద్వారా అందజేయాలని ఆదేశించారు. ఇకపోతే అక్కడ భూముల వివరాలు గనుక బయటకు వస్తే పెద్ద కుంభకోణం బయటపడే అవకాశం ఉంది. పైన పేర్కొన్న సర్వే నెంబర్లలో ఉన్న భూమి మార్కెట్‌లో వందల కోట్ల ధర పలుకుతోంది. దానిని ఎవరెవరు కాజేశారనేది స.హ. చట్టం ద్వారా వెలుగులోనికి వస్తే ఇంత కాలం సాగిన భూ దందాపై చర్యలు ఒక మార్గం కనిపిస్తుంది. మరి జిల్లా రెవెన్యూ అధికారులు కోర్ట్ ఆదేశాలనైనా గౌరవిస్తారో లేదో వేచిచూడాలి.

బయటపడ్డ అక్రమాస్తుల చిట్టా

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : అవినీతి ఆరోపణలతో ఏసీబీకి చిక్కిన ఏపీ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ లక్ష్మీప్రసాద్ అక్రమాస్తుల చిట్టా ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి వున్నారనే ఆరోపణలతో విజయవాడలోని లక్ష్మీప్రసాద్ ఇంటితో సహా ఏపీ, తెలంగాణాలో 20 చోట్ల ఏసీబీ దాడులు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో ఇప్పటి వరకు పట్టుబడిన స్థిర, చరస్థాలు విలువ మార్కెట్ రేటు ప్రకారం సుమారు రూ.100 కోట్లకు పైనే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. బుధవారం ఏసీబీ అధికారులు బయటపడిన ఆస్తులతో పాటు, గురువారం మరికొన్ని ఆస్తులు బహిర్గతమయ్యాయి. ఏపీ రాజధాని అమరావతి సీఆర్‌డీఏ పరిధిలోని రెండు సైట్లు, కోటి రూపా యల విలువచేసే ప్రాంసరీ నోట్లు, హైద రాబాద్‌లోని గచ్చిబౌలిలో కమర్షియల్ స్థలం వున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. అంతేగాక బుధవారం గు ర్తించిన వాటికి అదనంగా మరో నాలుగు కేజీల బం గారం గుర్తించారు. లక్ష్మీప్రసాద్ అక్రమాస్తులపై చేసి న సోదాల్లో అధిక సంఖ్యలో ప్రాంసరీ నోట్లు బయటపడటంతో అక్రమ మార్గాల్లో సంపాదించిన సొమ్మును మరింత రెట్టింపు చేసుకునేందుకు ఆయన వడ్డీ వ్యాపారం కూడా చేసినట్లు ఏసీబీ తేల్చింది. విజయవాడలోని అతడి నివాసంలో నిర్వహించిన సోదాల్లో భారీగా ప్రాంసరీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే లక్ష్మీప్రసాద్‌ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. లక్ష్మీప్రసాద్‌కు అక్రమాస్తుల చిట్టాను ఏసీబీ అధికారులు మీడియా ముందు ప్రవేశపెట్టనున్నారు.

మార్కెట్ విలువ రూ.100 కోట్లకు పైనే..



ఫైల్ ఫొటో

మత్స్యకారుల దీక్ష @ 37



దీక్షలో మాట్లాడుతున్న నీలకంఠం

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: సముద్రంమే ఆధారంగా జీవనం సాగించే మత్స్యకారులపై వివక్షత చూపడం ప్రభుత్వానికి తగదని మత్స్యకార నాయకులు, మాజీ కార్పొరేటర్ బుద్దా నీలకంఠం, కన్వీనర్ మూగి శ్రీరామూర్తి అన్నారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం దరి నిర్విరామంగా మత్స్యకార ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో చేపడతున్న రిలేనిరహాదీక్ష గురువారం 37వ రోజుకు చేరుకుంది. ఈ మేరకు వాడబలిజ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఎస్టీలో చేర్చాలని కోరుతూ నిరసన దీక్ష వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం దీక్షలో ఆటపాట ద్వారా తన జీవితస్థితి గతులను విలపించారు. ఈ మేరకు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వమే తమని గుర్తించి ఎన్నికల ముందు ఎస్టీలో చేర్చుతామని హామీలు గుప్పించందన్నారు. కాని నేడు తమని మాత్రం ఓటు బ్యాంకుగానే చూస్తూ విస్మరించిందన్నారు. మిగిలిన అగ్రకులాలకు పెద్దపీట వేసి, దళితులు కన్నా దుర్భలజీవితం గడుపుతున్న గంగపుత్రులకు మాత్రం మోసం చేసిందన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మత్స్యకారులు ఆగ్రహాన్ని చవిచూడకముందే మేల్కొంటే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కొ ఆర్డినేటర్ మూగి సత్యనారాయణ, మూగి రాముడు, పేర్ల విజయచంద్ర, పీసీ అప్పారావు, వాడబలిజ యువజన సేవాసంఘం కొబ్బరితోట గౌరవధ్యక్షుడు వాసుపల్లి పెదదానయ్య, దాసరి యల్లయ్య, పుక్కళ్ళ అప్పన్న, వాసుపల్లి ఎల్లారావు, వాసపల్లి చిన్నదానయ్య, మేరుగు శ్రీనువాసరావు, అంబటి మహేష్, గరికిన కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగునికి ట్రైసైకిల్ పంపిణీ



ఈశ్వరరావుకు ట్రై సైకిల్ అందజేస్తున్న రవికుమార్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : దివ్యాంగుల పట్ల ప్రేమ అభిమానం కలిగివుండాలని జాతీయ అవార్డు గ్రహీత ఆర్.రవికుమార్ అన్నారు. మహారాణి పేటలో గల ప్రకృతి చికిత్సాలయంలో జి. ఈశ్వరరావు అనే దివ్యాంగునికి ఆయన ట్రైసైకిల్ అందజేసిన అయన మాట్లాడుతూ ప్రధాని మోడి దివ్యాంగుల కోసం విద్యలో 5శాతం, ఉద్యోగాలలో 4శాతం రిజర్వేషన్లు కల్పించారని వారికి నెలకు రూ.15వందలు పెన్షన్ అందిస్తున్నారని విశాఖ ఎంపీ కె. హరిబాబు వీరి కోసం విశాఖలో క్రీడా మైదానం ఏర్పాటు చేసి దాని అభివృద్ధికి రూ.50కోట్లు మంజూరు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మినారాయణ, యు.సుబ్బారావు, ఎస్.శ్రీనివాస్, ఎం.సత్యం పాల్గొన్నారు.

సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి


పాత విధానం అమలుచేసే వరకు ఉద్యమిస్తాం

ఏపీసీపీఎస్ఈఏ జిల్లా అధ్యక్షుడు సతీష్

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: ప్రస్తుతం ప్రభుత్వం అమలుచేస్తున్న కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పద్దతిలో పెన్షన్ ఇచ్చే వరకూ ప్రభుత్వానికి వ్యతిరేఖంగా ఉద్యమిస్తామని ఏపీసీపీఎస్ఈఏ జిల్లా అధ్యక్షుడు సతీష్ తెలిపారు. గురువారం వీజేఎఫ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఒకలక్షా 87వేల మంది ఉద్యోగులు ఉన్నారని,జిల్లాలో 18వేల మంది వున్నారన్నారు. ఉద్యోగుల జీతంలో 10శాతన్ని కార్పొరేట్‌వ్యవస్థల్లో షేర్ల రూపంలో పెట్టుబడి పెడుతున్నారన్నారు.వీటిపై ఇప్పటివరకూ అత్యధికమొత్తం పెన్షన్ రూ.510 మాత్రమే వచ్చిందని.ఇలా అయితే 30సంవత్సరాల ఉద్యోగం చేసి విరమణ తర్వాత ఎలా బ్రతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విదానాలను వ్యతిరేకిస్తూ ఏపీసీపీఎస్ఈఏ ఆధ్వర్యంలో ఈనెల 4వతేదీన విశాఖసాగర్‌ర్యాలీ పేరిట ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు.జీపీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ప్రారం భమైన ర్యాలీ ఏయూ ఇంజనీరింగ్ గ్రౌండ్ వరకూ సాగుతోందని అనంతరం బహిరంగసభ వుంటుందన్నారు.ర్యాలీ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం ఉమామహేష్, రాష్ట్రటెజరర్ ఆర్ అప్పలరాజు, అర్బన్ అధ్యక్షుడు బి.దేముడుబాబు, మహిళా కార్యదర్శి ఎం.ఉమామహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పీఎస్ఈఏ సభ్యులు







ఎస్.ఎన్.కె. మహంతి
అధ్యక్షులు : విశాఖ జిల్లా శిష్ట కరణాల సంఘం
హైకోర్టు అడ్వకేట్

బీరం నాగిరెడ్డి
గుంటూరు

Surya Bharat Sana
Environmental Engineer
SBI Colony, 27th Ward

ఘంటా సుబ్రహ్మణ్యం
గుంటూరు



Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 8099492993**